వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 18, జనవరి, 2023 16 పేజీలు


## ఇకనుండి నూతన కలెక్టరేట్‌లో కార్యకలాపాలు



జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..




# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హర్షం

8లో..

ఎట్టకేలకు బదిలీలు, పదోన్నతులకు నోచుకోనున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

దశాబ్ద కాలంగా ఒకే చోట విధుల నిర్వహణ

రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులు లేవు. నియామకమైనప్పటి నుండి ఒకేచోట పనిచేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని కొంత కాలంగా ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులకు అంగీకరించడంతో మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్‌లో ప్రిన్సిపాల్స్, పిజిటిలు, టిజిటిలు దశాబ్ద కాలంగా ఒకేచోట పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించింది. నాటి నుండి నియామకమైన పాఠశాలల్లోనే పనిచేస్తూ బదిలీలకై ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అభ్యర్థనలను పరిశీలించిన ప్రభుత్వం బదిలీలు చేస్తామని హామీ ఇవ్వడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి కాగానే మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేపడతామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇవ్వడంతో షెడ్యూలు

## ఖమ్మం బహిరంగ సభకు జన సమీకరణ



16లో..

సభను విజయవంతం చేయాలి... సమీక్షలో పాల్గొన్న మంత్రి, ఎంపీ

## మానుకోటలో మంత్రి ర్యాలీ



16లో..

### గులాబీమయమైన జిల్లా కేంద్రం

మహబూబాబాద్, ప్రభాతవార్త: ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు.

## పాత బకాయిలపై రైతులను వేధిస్తున్న బ్యాంకు అధికారులు

రైతు బంధు డబ్బులను పాత బకాయిలో జమ చేసుకుంటారా?

జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతు బాధలను తెలిపిన ఎంపీ కవిత



16లో..

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

సమీక్షలో కలెక్టర్, ఎమ్మెల్యే సూచన

16లో..



## కంటి వెలుగు ఏర్పాట్లు పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



16లో..

ములుగు, జనవరి 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను ములుగు జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్యలు మంగళవారం ములుగు మండలంలోని ములుగు, దేవనగర్ తదితర గ్రామాలలో సెంటర్లను పరిశీలించారు.

# అద్భుతంగా బొమ్మల కొలువు

**- మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి**
**- మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ బొమ్మలకొలువులో డి.హరిణి, జి.సునీత**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి17:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్ నందు లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బొమ్మలకొలువు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇల్లందుక్లబ్ ఆవరణం పచ్చనితోరణాలు, ఆకర్షణీయమైన రంగవల్లులు, విద్యుత్‌దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అన్నిరకాల సహజసిద్ధమైన హరితశోభితంతో కళకళలాడేలా పల్లె అందాలను తలపించాయి. ఎడ్లబండి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ సతీమణి హరిణి, మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు జి.సునీతలు హాజరైయ్యారు. తొలుత దేవతాప్రతిమలకు జ్యోతిప్రజ్వళన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ వేడుకను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. బొమ్మలకొలువు అద్భుతంగా ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవన్నారు. మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ సభ్యులు ప్రతిసంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మలకొలువును ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నిపనులను పక్కనపెట్టి ఇల్లందు లేడీస్‌క్లబ్ కమిటీ సభ్యులు ఎంతో శ్రద్ధాశక్తులు, భక్తిభావంతో కళాత్మకత ఉట్టిపడేలా బొమ్మలకొలువును తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ముందుతరాలవారికి బొమ్మలకొలువును, ఆచారవ్యవహారాలను పరిచయం చేయడంలో మహిళలే ముఖ్యభూమిక పోషిస్తున్నారన్నారు. మనం ఏప్రాంతంలో ఉన్నా.. ఎంత బిజీగా ఉన్నా.. మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే బాధ్యత అందరిపై ఉందని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ముందుతరాలవారికి మహిళలు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవాఅధ్యక్షురాలు జక్కం వాణి, ఇల్లందు ఏరియా సేవాఅధ్యక్షురాలు మధురవాణి, జి.సువర్ణ, లేడీస్‌క్లబ్ సభ్యులు డి.అనిత, ప్రసన్న, స్వర్ణలత, నళిని, అఫ్రోజ్, అపర్ణ, నాగలక్ష్మి, ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, ప్రాజెక్టు ఇంజినీరు వీరభద్రుడు, డాక్టర్ శేషగిరిరావు, ఏరియా అధికారులు, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## ఏజెన్సీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి

*చర్ల, ప్రభాతవార్త :*

ఏజెన్సీ 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం చర్ల మండలంలోని రాళ్లగూడెంలో యాలం నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ .. ఏజెన్సీ 1/70 చట్టం ఏర్పడి 50 ఏళ్ళు గడిచినా అడుగడుగునా 1/70 చట్టం ఉల్లంఘన సవరణ పేరుతో ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని, భారత రాజ్యాంగం అంబేద్కర్ పుణ్యమా అని ఆదివాసీ ప్రాంతాలకు 5,6 షెడ్యూల్‌లో చేర్చాలని భారత రాష్ట్రపతి డిఆర్, బాబురాజేంద్రప్రసాద్‌లు జనవరి 1950న ఆదివాసీ ప్రాంతంగా ప్రకటించినప్పటికి ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసీలు సర్వస్వం కోల్పోయి ద్వితీయ పోరుల్లోనే జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన వచ్చిన గిరిజనేతరులు అక్రమంగా ప్రవేశించి దట్టమైన అడవులను, సారవంతమైన భూములను ఆక్రమించిన ఘనత వలస వాదులదేనని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాదాబైనమాతో తెల్లకాగితంతో గిరిజనేతరులు భూములకు ధరఖాస్తు చేస్తే 1/70 చట్టం ఎక్కడ అడ్డురాలే గిరిజనేతరుల భూములకు ఎక్డక భంగం వాటిళ్ళ లేదు ఏజెన్సీలో 30 సంవత్సరాలుగా పట్టాలు కానీ భూములకు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అని తెలిపారు. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని లేకుండా చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని. ఏజెన్సీలోకి చొరబాటుదారులు రాకుండా ఉండాలంటే వలస నిరోధక చట్టాన్ని రూపొందించాలని ఆదివాసీలు కేంద్ర, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ యొక్క సమావేశంలో కోరం నాగేంద్ర, కేశవపురం సర్పంచ్ కోరం సాయిరాం, చింత వెంకటేష్, పునేం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన భద్రాద్రి బీసీ సంఘం సభ్యులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చిన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని మంగళవారం భద్రాద్రి బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు, కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, మహంకాళి సైదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, కొత్తగూడెం జిల్లాలో కర్మాగారాలలో ప్రతి నిరుద్యోగికి అవకాశాలు ఇప్పించాలని కోరినట్లు మహంకాళి రామారావు తెలిపారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- కంటివెలుగు కేంద్రాలను పరిశీలించిన అధికారులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి17:*

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో 2వవిడత కంటివెలుగు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 19 నుంచి మణుగూరు మున్సిపాలిటీలో 2వ విడత కంటివెలుగు కార్యక్రమం ప్రారంభంకానున్నట్లు ఆయన తెలిపారు.



మణుగూరు మున్సిపాలిటీలో ఈ నెల 19 నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు ఉచిత వైద్యశిబిరాలను జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ఎంఏ.అలీం, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఎన్.మురళీకృష్ణతో కలిసి మంగళవారం పరిశీలించారు. కంటివెలుగు వైద్యపరీక్షలకు వచ్చేవారికి అన్నిసౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ సతీష్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్ విజేత బూర్గంపహాడ్ బబ్బు ఎలేవన్ జట్టు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గం పహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో మిత్రుని జ్ఞాపకార్థం గా నిర్వహిస్తున్నటువంటి సెకండ్ సతీష్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బూర్గంపహాడ్ బబ్బు ఎలేవేన్ జట్టు విజేతగా నలిచింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌పి ఎలేవేన్ జట్టుపై బబ్బు ఎలేవేన్ జట్టు విజయం సాధిచింది. కార్తిక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రూ.18వేల నగదుతో పాటు విజేతగా నిలిచిన బూర్గంపహాడ్ బబ్బు ఎలెవేన్ జట్టుకు విన్నర్స్ ట్రోఫిని, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్ఆర్‌పి ఎలెవేన్ జట్టుకు రూ.12వేల నగదుతోపాటు రన్నర్స్‌గా నిలిచిన జట్టుకు రన్నర్స్ ట్రోఫీని అందజేశారు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఆవుల నాగార్జురెడ్డి, పాలం దివాకర్‌రెడ్డి, బాదం గణేష్‌రెడ్డి, యారం పున్నారెడ్డి, దుగ్గు శ్రీనివాసరెడ్డి, దుగ్గు రాజశేఖర్‌రెడ్డి, ఉమ్మలరెడ్డి బాలశేఖర్‌రెడ్డి, చాగర్లమూడి జగదీష్, పేరం సంజీవరెడ్డి, పోతిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, యారం పూర్ణచందర్‌రెడ్డి, చింతా వెంకట్రామిరెడ్డి, బిజ్జం అంజిరెడ్డి, పాశం వెంకట్రామిరెడ్డి, బాదం వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆలేటి వెంకటేష్, మడకం గణేష్, జక్క కార్తిక్, బందెల సాయిపవన్, కటుకురి విక్రమ్, బొడ్డు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

*కామేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :*

కామేపల్లిలో బీజేపీ నాయకులను పోలీసులు మంగళవారం రాత్రి ముందస్తుగా అరెస్ట్ చేశరాఉ. బుధవారం ఖమ్మంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ భారీ మహాసభ జరగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు వారిని ముందుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్, భూసంరక్షణ రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌కెపురం సర్పంచ్ జర్పుల రామారావు, జర్పుల కృష్ణ, బండారు పుల్లయ్య తదితరులు ఉన్నారు. కాగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేయించడాన్ని వారు తీవ్రంగా నిరసించాఆరు. అక్రమ అరెస్టులు కేసులతో బీజేపీ ఎదుగుదలను ఎంత మాత్రం అడ్డుకోలేదని అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ రాష్ట్రంలో ఘన విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడం తధ్యమన్నారు.



# విగ్రహాల ఊరేగింపులో ముదిరిన వివాదం..?

**పోలీసుల సమక్షంలోనే ఒకరిపై ఒకరు దూషణల పర్వం**

**ఊరేగింపు లేకపోవడం పట్ల గ్రామస్తుల అసంతృప్తి**

**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

దేవుడి విగ్రహాల ఊరేగింపులో వివాదం నెలకొనగా పోలీసుల సమక్షంలోనే ఒకరిపై ఒకరు దూషించుకున్న సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో సోమవారం రాత్రి నెలకొంది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని గుట్టపై శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి జాతర మూడు రోజుల పాటు కొనసాగింది. మహాజాతర సంక్రాంతి రోజున వైభవంగా జరిగింది. ఇందులో భాగంగానే చివరిదైన కనుమ రోజు స్వామివారి విగ్రహాలను ఊరేగించాల్సి ఉంటుంది. స్థానిక ఆలయ పూజారుల ఆధ్వర్యంలో శ్రీచెన్నకేశవస్వామి విగ్రహంతో పాటు శ్రీదేవి భూదేవి విగ్రహాలను సైతం వాహనంపై ఉంచి గ్రామ పురవీదుల గుండా భక్తులు, గ్రామస్తులు మంగళహారతులు, కొబ్బరికాయలతో ఎదురు వచ్చి స్వామివారిని ఊరేగింపులో పాల్గొని మరోసారి మొక్కులు చెల్లించుకుంటారు. కాగా మూడు విగ్రహాలకు బదులు రెండు విగ్రహాలు మాత్రమే తీయాలంటూ వివాదం నెలకొందన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, ఉపసర్పంచ్ విగ్రహాలు తీయాల్సి ఉండగా రెండు విగ్రహాలను సర్పంచ్‌తో పాటు సిఐ విగ్రహాలతో గుడి చుట్టు ప్రదిక్షణ చేసి వాహనంలో పెట్టే క్రమంలో ఆటంకాలు నెలకొన్నాయంటున్నారు.

**పోలీసుల సమక్షంలో దూషణల పర్వం....**

కాగా గుట్టపై నుంచి విగ్రహాలను వాహనాలను కిందికి తీసే క్రమంలో వారి మద్య వివాదం నెలకొందంటున్నారు. తమ ప్రమేయం లేకుండానే విగ్రహాలు ఎలా తీశారని వాటిని ఊరేగింపుకు వెళ్లనీవ్వమంటూ అభ్యంతరం వ్యక్తం చేశారంటున్నారు. ఇదే క్రమంలో ఇరువురి ప్రజాప్రతినిధుల మధ్య గొడవ క్రమేణా పెరిగిందన్నారు. అడ్డుకునే వారిని నివారించాల్సిన పోలీసులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అవాంచనీయ ఘటనలు జరుగుతాయనో లేదంటే సమస్యను తాత్కాళికంగా పరిష్కరించకపోవడమో గాని ఊరేగింపు లేకుండానే పోలీసులు తిరిగి ఆలయంలో ప్రతిష్టింప చేశారు.

**గ్రామస్తుల అసంతృప్తి...**

కాగా ప్రతి యేటా జాతర ముగియగానే గ్రామంలో విగ్రహాల ఊరేగింపు చేయాల్సి ఉండగా ఈ సారి అలా చేయకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జాతర ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగితే ఊరేగింపును ఇలా వివాదం చేయడం పట్ల వారు మండిపడుతున్నారు. పార్టీలు, వ్యక్తిగత విభేదాలకు అతీతంగా చేయాల్సిన ఊరేగింపులో ఇలా వివాదం రేపడం సరికాదంటున్నారు. ఊరేగింపు అవుతుందని ఎదురు చూసిన గ్రామస్తులు చివరికి తీవ్ర నిరాషకు లోనై ఇళ్లకే పరిమితం అయ్యారు. ఏదేమైనా మరోసారి ఇలాంటి వివాదాలు రాకుండా అందరు సమన్వయంతో వ్యవహరించి సమస్యలు లేకుండా చూడాలని పలువురు పేర్కొంటున్నారు.

# గొల్లపల్లిలో పంటక్షేత్ర ప్రదర్శన

**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం మిరప పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. యూనిసెమ్, అగ్రిటెక్ బెంగుళూరు వారి మల్లిక మిరప పంట ఎలా ఉందో తెలుసుకునేందుకు గ్రామంలోని ఇదిగాని అశోక్ పంట క్షేత్రాన్ని సందర్శించారు. గ్రామాల నుండి తరళివచ్చిన రైతులకు పంట సాగు విధానం సస్యరక్షణ చర్యలు మెలుకువలు వంటి వాటిపై వారికి అవగాహన కల్పించారు. పంట సాగు విధానం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, బోడ రవి, అశోక్, ఉమేష్ తదితరులు ఉన్నారు.



## కస్తూర్బా మహిళా మండలి నూతన కార్యవర్గం ఎన్నిక



**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**

కస్తూర్భా మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా గుర్రపు అరుణ, ప్రధాన కార్యదర్శిగా నల్లా భారతి, కోశాధికారిగా గుడిపూడి అరుణ, ముఖ్య సలహాదారులుగా పెండెం రాజేశ్వరి, నాంపెల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా కొయ్యడి సరళ, గన్నోజు జయప్రద, పాలడుగుల అన్నపూర్ణ, సహాయ కార్యదర్శిగా వేములపల్లి ఉమాదేవి, ఉగ్గిడి శ్యామల, బత్తిని శిరీష, కార్యవర్గ సభ్యులుగా చింతల కళావతి, నల్లా తేజమ్మ, గన్నోజు కవితారాణి తదితరులు ఉన్నారు.

## రాజేశ్వర్‌రావు సంతాప సభను విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

చెన్నారావుపేట తొలి మాజీ ఎంపిపి, ఎంసిపిఐయు నాయకుడు హర్షనపల్లి రాజేశ్వర్‌రావు సంతాప సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు జన్ను రమేష్ అన్నారు. మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన తొలి మాజీ ఎంపిపి రాజేశ్వర్‌రావు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాజేశ్వర్‌రావు సంతాప సభ ఈ నెల 19న ముగ్ధుంపురంలోని శ్రీరామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నందున కార్యకర్తలు, అభిమానులు తరళివచ్చి సంతాప సభను విజయవంతం చేయాలన్నారు.

## డైలీవేజ్ వర్కర్ల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలి

**కొత్తగూడ జనవరి 17 ప్రభాతవార్త**



ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల రెక్కల కష్టాన్ని గుర్తించి వారి సమస్యలను వెంటనే నెరవేర్చాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కొరకు కొత్తగూడ మండల కేంద్రంలోని డీటీడీఓ కార్యాలయం ముందు 81 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తూన్న డైలీవేజ్ వర్కర్లకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుకూలి సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య, పీడీఎస్‌యూ సంఘాలు సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. వారి ఆందోళన శిబిరాన్ని మంగళవారం వారు సందర్శించారు. వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం, ఐటీడిఏ పీఓ, ఉన్నతాధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ గిరిజన వసతి గృహ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్ల కు నెలసరి జీతాలు విడుదల చేయాలని సీనియారిటీ కలిగిన వర్కర్లను పర్మినెంట్ చేసి తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని వారి జీవితాలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వారి యొక్క సమస్యలు పరిష్కరించని ఎడల మా నాయకత్వంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. ఈ సమ్మెకు మద్దతు పలికినవారు గట్టి సురేందర్, యాదగిరి యుగేందర్, జిట్టబోయిన రామచంద్రు, ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, గుర్రం అజయ్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మెపా నాయకులు



**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన సీనియర్ ముదిరాజ్ నాయకుడు కాటబోయిన కుమారస్వామి ముదిరాజ్ ఇటీవల అనారోగ్య కారణాల రిత్య అకాలంగా మృతిచెందగా మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్, నర్సంపేట డివిజన్ మెపా నాయకులతో పరామర్శించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కుమారస్వామి ముదిరాజ్ నర్సంపేట పట్టణంలోని ముదిరాజ్ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. వారి కుమారుడు కాటబోయిన వెంకటేశ్వర్లు యూనియన్‌కి న్యాయ సలహాదారుడుగా సేవలు అందిస్తూ నాన్న అడుగుజాడల్లో నడుస్తూ జాతికి సేవలు చేస్తున్నారని, ఇలాంటి కుటుంబాలు జాతికి సేవ చేయడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మెపా డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు, దొంతరబోయిన నాగేష్, సోనబోయిన రవిచంద్ర, తాడెం దేవేందర్, ముదిరాజ్‌లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దొంతి



**నెక్కొండ, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని అమీన్‌పేట గ్రామానికి చెందిన వల్లె వెంకన్న అప్పుల బాదతో ఆత్మహత్య చేసుకోగా ఎఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరిష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదుల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఖమ్మం సభకు కదలిరావాలి

**నెక్కొండ, జనవరి 17, ప్రభాతవార్త**



నేడు జరిగే ఖమ్మం భారీ సభకు తరళిరావాలని నెక్కొండ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి టిఆర్ఎస్ పార్టీ చేసిన నిర్విరామ కృషి వలన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు అయిన అనంతరం మొదటి భారీ బహిరంగ సభ నేడు ఖమ్మంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలోకి కేసిఆర్ నిరంతరం కృషి చేశారన్నారు. బిజెపి పాలకుల అవినీతిని మట్టుపెట్టడానికి బీఆర్శ్రీస్ పార్టీ దేశానికి చాలా ముఖ్యం అని కేసిఆర్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. కావున నేడు జరిగే బారి బహిరంగ సభకు నెక్కొండ మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరళిరావాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్‌యాదవ్ కోరారు.

# పరకాల వార్త

## మానసిక, శారీక ఆరోగ్యానికి క్రీడలు అవసరం

### ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొక్కిరాల రాకేష్‌రావు

పరకాల, జనవరి 17, ప్రభాతవార్త



మానసిక, శారీరక ఆరోగ్యానికి ఆటలు ఎంతో అవసరమని కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొక్కిరాల రాకేష్ చెప్పారు. కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు చెప్పారు. కొద్దిసేపు వారితో కలిసి రాకేష్‌రావు క్రికెట్ ఆడారు. విజేతలుగా డాల్ఫిన్‌స టీం(హన్మకొండ) యాభైవేలు మొదటి బహుమతి, ట్రోఫి రన్నర్స్ తేజ 11(కామారెడ్డిపల్లి) టీం 25వేల బహుమతి పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూవతకు చేయూతనందించడానికి తాను ఎప్పుడు ముందు ఉంటానని, పరకాల కేంద్రంగా ఇంకా ఎన్నో క్రీడా పోటీలు రాభోయే రోజుల్లో నిర్వహిస్తామని, యువత భవిష్యత్తు మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగిలి వీరేష్‌రావు, పుల్లూరి తిరుపతిరావు, మహేష్, అజయ్, రాకేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన యువకులు

పరకాల, జనవరి 17, ప్రభాతవార్త

దళితుల కోసం దళితుల హక్కుల కోసం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన దళితుల హక్కుల కోసమై ప్రతి ఒక్కరికి దళితబంధు అందించాలనే ఉద్దేశంతో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావంలో నిరసన దీక్ష సభ విషయం తెలుసుకున్న సీఎస్ఐ దళితకాలనీ యువకులు భారతీయ జనతా పార్టీ పోరాటంలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో పరకాల మాజీ శాసన సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు ఆలేరుపాలక్ మొలుగూరి బిక్షపతి సమక్షంలో చేరారు. వారికి కండువా కప్పి ఆహ్వానించారు. భారతీయ జనతా పార్టీలో దళితులకు న్యాయం జరుగుతుందని వారికి హామి ఇచ్చారు. చేరిన కార్యకర్తలు కూడా దళితుల కోసం భారతీయ జనతా పార్టీ చేసే పోరాటాలకు ఆకర్షితులైన పార్టీలో చేరామని వారన్నారు. ఈ సందర్భంగా మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ అభివృద్ధి బిజెపితో సాధ్యమని యువత బిజెపిలో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడి పాలనకు వ్యతిరేకంగా రాభోయే రోజులలో మరింత మంది భారతీయ జనతా పార్టీలోకి చేరడానికి సిద్దంగా ఉన్నారని వెల్లడించారు. భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రణాళికలను సిద్దం చేస్తున్నామన్నారు. రాభోయే సార్వత్రిక ఎన్నికల్లో పరకాల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా మడిపల్లి భద్రయ్య జయంతి

పరకాల, జనవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ ప్రముఖ కవి, ఆదిలాబాద్ జిల్లా వాసి, తెలంగాణ తొలి ఉద్యమకారుడు మడిపల్లి భద్రయ్య జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మడిపల్లి భద్రయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ మడిపల్లి భద్రయ్య తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉద్యమ నాయకులు చరిత్రను టివి సీరియల్ రూపంలో చిత్రీకరించి,నటించి తెలంగాణ సమాజంలోని యువకులను చైతన్యపరిచి తెలంగాణ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఉద్యమకారుడని కొనియాడారు. మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఎసిఎస్‌వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంటా కళావతి తదితరులున్నారు.

# నాలాలు దర్జాగా కబ్జా... నిర్మాణాలు బాజాప్తా!

**- అడ్డుకునే వారు లేరాయే!**

**దాంతో లోతట్టు ప్రాంతాలకు**

**నరకయాతన!**

పరకాల- ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధి అది. గ్రామ శివారులో ఉన్న దామెర చెరువు పట్టణ నడిబొడ్డుకు వచ్చింది. దాంతో దామెర చెరువు ఆకట్టు భూమి ప్లాట్లుగా మారి కాలనీలుగా రూపుదిద్దుకున్నాయి. ఈ క్రమంలో ఆయకట్టు భూములకు గతంలో నిర్మించిన నాళాలు చెరువు ఐదు తుమ్మల నుంచి నీటిపారకం జరిగేది. అయితే ఆ భూముల్లో ఇల్లు నిర్మించుకొని కాలనీలుగా రూపాంతరం చెదడంతో ఆ నాళాలు సైతం కబ్జాకు గురైనాయి. కొందరు ఏకంగా ఆ



నాళాలు సైతం కబ్జాకు గురయ్యాయి. కొందరు ఏకంగా ఆ నాళాలు సైతం కబ్జాకు గురయినాయి. కొందరు ఏకంగా ఆ నళాలపైనే ఇంటి నిర్మాణం చేసుకోవడం గమనార్హం. ఆయన పురపాలక సంఘం, నీటిపారుదల శాఖల నుంచి ఎలాంటి నిరోధక చర్యలు లేకపోవడం గమనార్హం. చోటా, మోట రాజకీయ నాయకులు నాళాల కబ్జా వెనక అభయాస్తంగా ఉన్నారన్నది బహిరంగ రహస్యం. కొన్నేళ్ల క్రితం ఆ నరాలు కబ్జాకు గురికాక ముందు వర్షపు నీరు మామూలుగా నాగారం శివారులోని పైడిపల్లి చెరువులోకి పారేది. నాలాలన్నీ కబ్జాకు గురి కావడంతో కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో బురద గుంటలుగా ఏర్పడి, ఆ నీరు పల్లమెరుగని దుస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాంతో ఆయా కాలనీవాసుల దుర్గంధ భరితమైన ఆ నీటి గుంటలతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారని వారు చెబుతున్నారు. కాగా ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇల్లు, ఇతరాత్ర అక్రమ నిర్మాణాలు చేసుకున్న వాటిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేసే అధికారం ప్రభుత్వం కల్పించింది. అయినా పరకాల పురపాలక సంఘం పరిధిలో అక్రమ, కబ్జా చేసిన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం.

# తెలంగాణలో కేసీఆర్ దళిత ద్రోహి

**మూడెకరాల భూమి,**

**డబుల్‌బెడ్రూం ఇండ్లేవి?**

**కాంగ్రెస్ పాలనలో దళితులను**

**ఓటు బ్యాంకుగా మాత్రమే**

**చూసింది**

**మాజీ మంత్రి గుండె**

**విజయరామారావు**

పరకాల, జనవరి 17, ప్రభాతవార్త

దేశంలోని దళితులందరికీ నరేంద్రమోది అత్మబంధువనీ, అంబేద్కర్‌ను దైవంగా భావిస్తున్న నేతని, తెలంగాణలో కేసీఆర్ దళిత ద్రోహిగా మారారనీ మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు అన్నారు. మంగళవారం పరకాల పట్టణంఓలని అమరదామంలో దళిత నిరసన దీక్ష పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి విజయరామారావు హాజరై మాట్లాడుతూ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూపిసందన్నారు. నరేంద్రమోదీ ఓటు బ్యాకుగా మాత్రమే చూసిందన్నారు. నరేంద్రమోదీ వచ్చాక దళితుల గౌరవాన్ని పెంచేందుకు, ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలుగా తయారు చేసేందుకు ఎన్నో పథకాలను తీసుకొచ్చారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ అంబేద్కర్‌ను దైవంతో సమానంగా చూస్తున్నారను వేల కోట్లు ఖర్చు పెట్టి అంబేద్కర్ జీవితంలో అనుబంధం ఉన్న ఐదు స్థలాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేశారనీ, ఆయన జ్ఞాపకాలు వందల ఏళ్ల వరకు భవిష్యత్ తరాలకు గుర్తుండాలని మోది ఈ గొప్ప కార్యక్రమాలు తీసుకున్నారని చెప్పారు. మోడి ఈ ఐదు పంచ్ తీర్థాలను దివ్య క్షేత్రాలుగా రూపొందించి భావితరాలకు ఆదర్శనంగా నిలిపారని పేర్కొన్నారు. ఇక్కడ కేసీఆర్ అడుగడుగునా బాబాసాహెమ్ అంబేద్కర్‌ను అవమానిస్తూనే ఉన్నాడని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తిరగరాస్తూ, దళితుడి పేరును పదే పదే ఉచ్చరించడం ఇష్టంలేక తానే కల్వకుంట్ల రాజ్యాంగం రాస్తానంటున్నాడని తెలిపారు.

**అర చేతిలో వైకుంఠం చూపే పాలన కేసీఆర్‌ది...**

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

దళితులకు మూడెకరాల భూమి డబుల్



బెడ్రూం, రైతులకు రుణమాఫీ, దళితద్రోహి, మైనార్టీ ద్రోహి, రైతు ద్రోహి, మొత్తంగా తెలంగాణ ద్రోహి కేసీఆర్ అంటూ తీవ్ర స్థాయిలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు మొలుగూరి బిక్షపతి ద్వజమెత్తారు. కేసీఆర్



పాలన ఎంత దరిద్రంగా ఉందో ప్రజలే చెప్తున్నారని అరచేతిలో వైకుంఠం చూపే పాలన కేసీఆర్‌ది అంటూ నిప్పులు చెరిగారు. హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో దళితబంధు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తానని చెప్పి అక్కడక్కడ నామమాత్రంగానే అమలు చేశారని, ఈ విషయాన్ని దళితులు గమనించాలని ఆయన కోరారు. దళిత కార్పొరేషన్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఉద్యమ సమయంలో దళితులను సీఎం చేస్తానని మాట ఇచ్చి సీఎం కుర్చీ మీద కూర్చున్న దళిత ద్రోహి కేసీఆర్ అని అన్నారు. దళితులను కేసీఆర్ ఓట్ల కోసం ఉపయోగించుకుంటున్నాడే తప్ప వారి సంక్షేమం కోసం చేసింది ఏమిలేదు. స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఎనిమిదిన్నరేండ్ల కాలంలో దళితులకు మూడు ఎకరాల స్కీమ్ కింద పంచిన భూమి ఎంత. ఎన్ని డబుల్‌బెడ్రూం ఇండ్లు కట్టించుండు ఆ వివరాలు దళితులకు చెప్పాలని నిదీశారు. పరకాల నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు కింద రూ.10లక్షలు బ్యాంక్ అకౌంట్‌లో వేసి వచ్చే ఎన్నికలలో ఓటు అడగాలని కోరారు.

**కేసీఆర్ కుట్రలను తప్పి కొట్టాలి....**

బిజెపి ప్రభుత్వం అంబేద్కర్‌ను స్ఫూర్తి కేంద్రాలను పెట్టి భావితరాలకు ఆయన చరిత్ర,ను అందిస్తోందని ఇప్పటికైనా... రాష్ట్రంలో దళిత సమాజం కేసీఆర్ కుట్రలను తిప్పి కొట్టాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్‌ని రాజ్యాంగాన్ని కించపరిచే ఈ అహంకార ముఖ్యమంత్రి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జయపాల్, హుస్నాబాద్ అసెంబ్లీ పాలక డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, జిల్లా దళజత మోర్చా అధ్యక్షులు కొప్పుల బాషా, జన్ను మదు, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మండల ఇంచార్జి మేకల= రాజవీరు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాగం గురుప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామరెడ్డి, నడికూడ మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, ఆత్మకూరు అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, స్థానిక కౌపన్సిలర్ కొలనుపాక భద్రయ్య బెజ్జంకి పూర్ణచారి, తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాదులపై కేసులు పెట్టి శిక్షించాలి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జునను కులం పేరుతో దూషిస్తూ బలవంతంగా దేవుడు గుడికి తీసుకుపోయి బొట్టు పెట్టించి అతన్ని అవమానపరుస్తూ గ్రామ వీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యలకు పాల్పడిన టిఆర్ఎస్, బిజెపి మతోన్మాద దుంగులు చేసిన దుశ్చర్యలను ఖండిస్తూ మనువాదులపై కేసులు నమోదు చేయాలంటూ సిఐటియు, రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు హనుమకొండలోని అంబేద్కార్ సర్కిల్‌లో గల అంబేద్కర్ విగ్రహం ముందు హనుమకొండ సిఐటియు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురాభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిగా చూడలేని దుర్మార్గపు స్థితి నేడు బిజెపి పాలనలో సర్వ సాధారణమైందని బిజెపి ప్రభుత్వం వేల సంవత్సరాల వాటి బూజు పెట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందని మతం పేరుతో దైవభక్తి ముసుగులో ప్రజల్లో చిచ్చు పెడుతుందని దళితులు గిరిజనులు మహిళలపై



విచ్చలవిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగ స్వరూపాన్నే చేస్తుందని దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని దళితుడైన మల్లికార్జున కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సి ఎస్సీ అట్రాసిటి కేసు పెట్టి శిక్షించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సిఐటియు జిల్లా నాయకులు పుల్లా అశోక్, నీదిగొండ రజిత, బొంత కొమురవెల్లి, కూస రాజేష్, డి.రమేష్, వి.రాజు, యూ.శివాని, సమ్మయ్య, జైపాల్, ఎన్‌చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




# కంటివెలుగును జయప్రదం చేయాలి



**శాయంపేట, జనవరి 17 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రణాళిక అధికారి హరిప్రసాద్ కోరారు. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులతో కంటివెలుగుపై సమీక్షించారు. ఈసందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 18న రెండో విడత కంటివెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఇందులో ప్రజలందరిని భాగస్వాములను చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. ముందుగా మండలాల్లో సూర్యనాయక్ తండా గ్రామంలో కంటి వెలుగు శిబిరాలను పరిశీలించారు. ఆ తరువాత అన్ని గ్రామాల్లో కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని కోరారు. సమీక్షలో ఎంపీడీవో కృష్ణమూర్తి, వైద్యాధికారి సాయికృష్ణ, సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శిలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక కావడం అభినందనీయం



**గార్ల, జనవరి17 ప్రభాతవార్త:**
మండల పరిధి కిష్టాపురం గ్రామానికి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి కబడ్డీ టోర్నమెంట్‌లకు ఎంపిక కావడం అభినందనీయమని ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం నాయకులు అజ్మీర శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం చిన్నకిష్టాపురం గ్రామలంఒ క్రీడా కారులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈసందర్భంగా ఆయన క్రీడాకారులకు కబడ్డీ కిట్లను అందించి తమ క్రీడానైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. లక్ష్యం దిశగా కష్టపడి లోటుపాటులను సవరించుకునే దిశగా శిక్షణ పొందాలని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలలో మంచిప్రతిభ కనబరిచి మండల, గ్రామ పేరును నిలపాలని సూచించారు. నావంతు సహాయ సహకారాలను ప్రోత్సాహం ఎల్లపుడు క్రీడాకారులపై ఉంటుందని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కళ, వారుడ్సభ్యులు జాటోత్ వీరన్న, సుశీల, రవికృష్ణ, లాల్‌సింగ్, భాగ్యమ్మ, క్రీడా కారులు, తదితరులున్నారు.

# నేటి ఖమ్మం బహిరంగసభను విజయవంతం చేయండి



**గార్ల, జనవరి17 ప్రభాతవార్త:**
ఈనెల18న ఖమ్మం పట్టణంలో తలపెట్టిన భారత రాష్ట్రసమితి మొదటి భారి బహిరంగ సభను విజయవంతం చేయాలని టిఎస్‌ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ,మండల పార్టి అద్యక్ష, కార్యదర్శులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందుతో కలిసి తగుసూచనలు చేసి వారు మాటాడారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు, పోచారం గ్రామకోఆప్షన్ సభ్యులు లింగాల ఉమేష్, ఆత్మకమిటి సభ్యులు, నాయకులు భాస్కర్‌రావు, గణేష్, ఇస్లావత్ రావుజీ, తదితరులున్నారు.

# నేడు రైతుబంధు సమావేశం

**గార్ల, జనవరి17 ప్రభాతవార్త:**
యాసంగి పంటకు పెద్దచెరువు ద్వారా నీరందించేందుకు బుధవారం మద్యాహ్నం 3గం.లకు పెద్దచెరువు వద్ద రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఈ.రాము మంగళవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. ఈనెల6న రైతులతో నిర్వహించిన సమావేశంలో రైతులు భిన్నాఅభిప్రాయాలను వ్యక్తం చేయడంతో వాయిదా వేయడం జరిగిందని పెర్కోన్నారు. ఈసమావేశానికి ఇరిగేషన్ ఏఈ వంశీ హాజరుకానున్నారని, రైతులు మద్యాహ్నం సకాలంలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని ఆయన పెర్కోన్నారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో పదిమంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 17 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలలో పదిమంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచర్యా జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్ష వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 17 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో ఈనెల 18వ తేదీన జరగాల్సిన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్ష అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు తిరిగి ఈ పరీక్షను ఫిబ్రవరి 8న నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు గమనించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచర్యా జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వీకే 7 మెయిన్ ఇంక్లైన్‌ను సందర్శించిన జీఎం



**కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 మెయిన్ ఇంక్లైన్‌ను ఏరియా జీఎం జక్కం రమేష్ సందర్శించారు. సర్ఫేస్ ఏరియాను తనిఖీ చేసి, మైన్‌లోపలి నుంచి వస్తున్న స్క్రాప్ మెటీరియల్‌ను మంచిగా నిల్వ చేయాలని అన్నారు. మైన్స్‌లో పడి బాగుగా లేని సామాన్లను స్క్రాప్‌కి డిస్పస్ చేయాలని మైన్ మేనేజర్‌కు, మైన్ ఏజెంట్‌కు చెప్పారు. మైన్‌లోపల వస్తువులను తీసేటప్పుడు ఎవరికీ దెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

# సాయికిరణ్ వైద్యానికి రూ.21,500 అందజేత



**పాల్వంచ, జనవరి 17 - ప్రభాతవార్త:**
జిల్లాలోని జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామానికి చెందిన సాయికిరణ్ బ్రెయిన్ ఆపరేషన్ కోసం ఆర్యవైశ్య మహాసభ పట్టణ అద్యక్ష/డు, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాస్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.21,500 నగదును తన మిత్రుల సహకారంతో అందించారు. అత్యవసర పరిస్థితులు, వైద్యం, విద్య, పెళ్లి వీటికి సహాయం చేయడానికి తాము ఎల్లప్పుడు ముందుంటామని అన్నారు. తన మిత్రులందరి సహకారంతోనే ఈ కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయన్నారు. చలువాది రాజ్యలక్ష్మి, భానుప్రకాష్, ఉడత పూర్ణలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి: ఎడవల్లి

**కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:**
ప్రభుత్వం జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు. రైటర్‌బస్తీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం కోసం అధికారికంగా జీవో విడుదల చేసింది కానీ కొత్తగూడెం నియోజకవర్గంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో రాజకీయ జోస్యంతో విలేఖరులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. కొంతమంది విలేఖరులకు మాత్రమే రాజకీయ జాప్యంతో జరుగుతుందని, అలా కాకుండా అందరికీ న్యాయం జరగాలని, ప్రతీ ఒక్క విలేఖరికి ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజా, వెలేటి వెంకటేశ్వర్లు, చంద్రగిరి సత్యనారాయణ, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, నరేష్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**

పార్టీ పటిష్టత అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతిలు అన్నారు. మంగళవారం టిపిసిసి పిలుపు మేరకు ఏఐసిసి మెంబర్ మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వార్డు కమిటీల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా పట్టణ కమిటీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన 4, 15, 18, 20 నాలుగు డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశాలు డివిజన్ల వారిగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టంగా ఉండాలంటే కమిటీల పాత్ర కీకలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో ప్రజలు విసుకు చెందారని దీనిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుర్తించి ప్రజల మధ్యలో ఉంటూ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అంటే కమిటీలలో ఉన్న వ్యక్తులు ఇంటిపని కన్నా ఎక్కువ పార్టీకి పని చేయాలని అలాంటప్పుడే ప్రజల ఆధార అభిమానాలు చూరకొంటారని ఆ విధంగా పార్టీకి సమయం ఇచ్చే వారిని పార్టీ కమిటీలలో ఉంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ కమిటీల



పనితీరు ఆదర్శవంతంగా ఉండి మన నాయకులు దొంతి మాధవరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొనుటలో ప్రతి ఒక్కరం కష్టపడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, పుల్లూరి రవి, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, ఒర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**4వ డివిజన్ కమిటీ....**

నాల్గవ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా బొంత విజయ్, ఉపాధ్యక్షులుగా గుర్రం నరేష్, ప్రధాన కార్యదర్శి బొంత కొమ్మాలు, సహాయ కార్యదర్శి ఆలకుంట సాంబయ్య, కోశాధికారి వల్లపు బిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా ఆలకుంట అనిల్, బొంత రవి, శివరాత్రి కొమ్మాలు, గుర్రం చింటూ, గౌరవ సలహాదారులుగా ఆలకుంట నాగులు సంపంగి రాజును ఎన్నుకున్నారు.

**15వ డివిజన్ కమిటీ...**

15వ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా తోట బిక్షపతి, ఉపాధ్యక్షులుగా ఒర్సు రమేష్, ప్రధాన కార్యదర్శిగా దానం రాజు, సహాయ కార్యదర్శిగా ఒర్సు సురేష్, కోశాదికారిగా ముద్దంగుల మహేష్, కార్యవర్గ సభ్యులు ధోని రంజిత్, ఎండి. నజీమ్, ఎండి. నార్య, చింతకింది శ్రీను, గజ్జల మహేందర్, గౌరవ సలహాదారులుగా ఒర్సు అంజలి, ఇస్లావత్ పద్మబాయ్, ఒర్సు సాంబయ్య, తోట సాంబ్య, తొగరు రాజు, ఒర్సు ఇద్దన్న ఒర్సు వెంకన్నలను ఎన్నుకున్నారు.

**18వ డివిజన్ కమిటీ...**

18వ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా గడ్డమీది తిరుమల్, ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీహరి, బొమ్మగాని రాజు, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ తాజు, సహాయ కార్యదర్శిగా గంగోజుల రవిచారి, రాదారపు ప్రవీణ్, కోశాదికారిగా పుల్లూరి మోహన్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా చీర రమేష్, అన్నం రాజు, వేములూరి రాజు, ఎండి. మక్షులు గౌరవ సలహాదారులుగా పుల్లూరి పెద్ద రవి, గిరిగాని రవిచందర్, పుల్లూరి చిన్నరవి, యూత్ అధ్యక్షులుగా అల్లూరి కర్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎండి. యాసిన్‌లను ఎన్నుకున్నారు.

**20వ డివిజన్ కమిటీ...**

20వ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా రామగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొప్పుల సుదర్శన్‌రెడ్డి, కాట స్వామి, ప్రధాన కార్యదర్శిగా నిమ్మలబోయిన సాంబయ్య, సహాయ కార్యదర్శిగా గిరిబోయిన సురేష్, కోశాధికారిగా నిమ్మలబోయిన శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కోడెం గోపిరాజ్, ఎండి. అక్బర్, ఎండి అమీర్, ఎండి.కాజుపాషా, గౌరవ సలహాదారులుగా ములుకల సదానందం, గుర్రం సాంబయ్య, రేవూరి గౌరారెడ్డి పాలాయి రవిలను ఎన్నుకున్నారు.

# అయ్యో బిజెపి.. నాయకత్వ లోపంతో సతమతం

**ఉన్న కొద్ది మంది అసమ్మతి రాగం**
**ముఖ్య నాయకులు లేకుండానే చేరికలు**
**అంటిముట్టనట్లుగా అదిష్టానం**

**చెన్నారావుపేట,జనవరి 17, ప్రభాతవార్త**

జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ మండలంలో సమర్థవంతమైన నాయకత్వం లేకుండా సతమతం అవుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతుంటే ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా కొనసాగుతంది. అసలుకే కొద్దిపాటి నాయకులు, కార్యకర్తలు ఉన్న పార్టీలో ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా అసమ్మతి బాటలో ప్రయణిస్తుండగా అస్తవ్యస్థంగా ఉన్న పార్టీని చక్కపెట్టాల్సిన అదిష్టానం అంటిముట్టనట్లుగా వ్యవహరించడం పట్ల పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏం చేయాలో అర్థం కాక సతమతం అవుతున్నారు. గత కొద్ది రోజుల నుండి నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి పలు కార్యక్రమాలు చేపడు తూనే ఉంది. బహిరంగ సభలను మొదలుకొని పలు కార్యక్రమాలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరళివెళుతూనే ఉన్నారు.

**నాయకత్వ లోపంతో సతమతం...**

కాగా మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్నటువంటి బల్గూరి నరేందర్‌రెడ్డి పార్టీలో ఉన్నప్పటికి కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. గతంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో తాత్కాలికంగా అతనిని దూరంగా ఉంచినట్లు తెలుస్తుంది. దీంతో తాను చేసిన నేరం ఏమిటంటూ పార్టీ అభివృద్ధి కోసమే పాటుపడ్డాము తప్పా ఏ నాడు సైతం వ్యతిరేక కార్యకలాపాలు చేయలేదంటున్నారు. దీంతో మనస్థాపానికి లోనైన అధ్యక్షుడు కేవలం పార్టీలో కొనసాగుతూనే అసహనం వ్యక్తం చేస్తున్నాడు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు ఒకరిద్దరు సీనియర్ నాయకులు సైతం కొద్ది రోజుల నుండి పార్టీకి అంటి అంటనట్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

**బాధ్యుడు లేకుండానే చేరికలు....**

కాగా మండలంలోని వివిధ గ్రామాల్లో కొంత మంది కార్యకర్తలు అభిమానులు అడుప దడుప వివిధ పార్టీల నుండి బిజెపిలోకి చేరుతున్నారు. వీరంతా సరైన మండల నాయకుడు లేకుండానే ఎవరికి వారే పార్టీలో చేరిపోతున్నారు. ఓ పక్క మండల ఇంచార్జి, మరోపక్క నియోజకవర్గ నాయకుడు, మరోపక్క సీనియర్ నాయకులు మండలంలో ఎవరికి వారే వచ్చివెళుతున్నారు తప్పా ఏ ఒక్క రోజు సమన్వయంతో వ్యవహరించిన సందర్భాలు లేకుండా పోయాయి. దీంతో ఉన్న కొద్దిపాటి కార్యకర్తలు ఎవరి వెంట వెళ్ళాలతో తెలియక అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**అంటిముట్టనట్లుగా అధిష్టానం...**


మండలంలో సరైన నాయకత్వం లేదనే విషయం తెలిసినప్పటికి ఆ పార్టీ జిల్లా అదిష్టానం అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. జిల్లా బాద్యులు వచ్చి సమస్యలు పరిష్కరించి సమన్వయం చేయాల్సింది పోయి పట్టించుకోక పోవడం సరికాదంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధిష్టానం, నియోజకవర్గ బాధ్యులు స్పందించి చిన్న చిన్న సమస్యలు అపోహలను తొలగించి సమన్వయంతో పార్టీని గ్రామస్థాయి నుండి భలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొంటున్నారు.

# ఎమ్మెల్యే కృషితో మండల రహదారులకు మహర్ధశ

**-ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు**

**ఖానాపురం, జనవరి 17, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిర్విరామ కృషితో ఖానాపురం మండల రహదారులకు మహర్ధశ రానుందని ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మంజూరైన రోడ్ల వివరాలను వెల్లడించారు. ఖానాపురం మండల గ్రామపంచాయతీలకు గాను 12 కోట్ల 36 లక్షలతో రోడ్లకు నిధులు మంజూరు



చేశారన్నారు. జీవో నెంబర్ 35 ద్వారా 10 కోట్ల 20లక్షలతో పంచాయతీ రాజ్ ద్వారా నిధులు మంజూరైనట్లు, ఐదు కోట్ల మూడు లక్షల ఐటీడీఏ నిధులతో మంగళవారిపేట పరిధిలో బీటీ రోడ్ల మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రామసహాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గుగులోతు బాలునాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరె సుధాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, మండల నాయకులు పులిగిల్ల యాదగిరి, ఖానాపురం యూత్ ప్రెసిడెంట్ గుంట్లపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**

దేశ రాజకీయాల్లో నవశకానికి నాంది పలుకుతూ దేశ అభివృద్ధికి అడుగులు వేస్తూ నేడు ఖమ్మం వేదికగా ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు నర్సంపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు అన్ని మండలాల గ్రామాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. అందరు సభాస్థలికి 12గంటల వరకు చేరుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ నుండి లావుడ్యా రాజు బహిష్కరణ

**నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త**



సీ పీ ఐ ( ఎ ం ఎ ల్ ) ప్రజాపంథా పార్టీ నుండి నల్లబెల్లి మండలం లక్ష్మీతండాకు చెందిన లావుడ్యా రాజును బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న ప్రకటించాడు. మంగళవారం నర్సంపేటలోని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, కొత్తపెల్లి రవి, చిర్ర సూరి, మాడ అశోక్‌లతో కలిసి మాట్లాడారు లావుడ్య రాజు గత కొంతకాలంగా కమ్యూనిస్టు పార్టీ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా, నిబంధనవళిని ఉల్లంఘిస్తూ వ్యవమరిస్తున్నాడు. ఆర్థిక అరాచకత్వానికి పాల్పడుతూ నైతికంగా దిగజారినాడు. న్యాయం కోసం పార్టీని ఆశ్రయించే ప్రజలకు తన మాటల గారిడితో మభ్యపెట్టడం, కాలయాపన చేయటం చేస్తున్నాడు. తన వద్దకు వచ్చిన పంచాయతీల విషయంలో ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద డబ్బులు వసూలు చేయడం నిత్యం చేస్తున్నాడు. అదేవిధంగా బలవంతపు భూ అక్రమణలు చేస్తూ తన కుటుంబ సభ్యుల పేర, స్నేహితుల పేరిట బలవంతపు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం చేస్తున్నాడు. ఇట్టి విషయాలపై ప్రశ్నించే బాధితులపై బెదిరింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టి డబ్బులు వసూళ్లు చేశాడు. పై విషయాలు పార్టీ నాయకత్వం దృష్టికి వచ్చిన సందర్భంగా తన తోటి వయక్తిగతంగా కమిటీ పూర్వకంగా పద్దతులు మార్చుకోమని గుర్తు చేసిన మారలేదు. బూ ఆనక్రమణలు లాంటి తీవ్రమైన కార్యకల్ాపాలకు పాల్పడ్డ లావుడ్య రాజును పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.నరసింహారావు, అడ్డూరి రాజు, అలువాల నరేష్, కోడెం సారంగం, కందిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుపై ముందస్తు ప్రయోగం

**చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త**

కంటి వెలుగు కార్యక్రమంపై స్థానిక వైద్యాధికారులు మంగళవారం ముందస్తు ప్రయోగం నిర్వహించారు. రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ నెల 18న ప్రారంభిస్తుండగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగానే చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదిక వద్ద కంటివెలుగుపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన వారంతా ఈ కేంద్రాలకు వస్తున్నందున ఐదు విధానాల్లో చేపట్టే కంటి పరీక్షల కార్యక్రమం తీరుతెన్నులు ముందస్తుగా పరీక్షించారు. స్థానిక వైద్యాధికారులు డాక్టర్ సరోజ, సుమన్‌ల ఆధ్వర్యంలో చేపట్టగా ఈ కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకునేందుకు ఎంపిడివో ప్రకాష్ సందర్శించి పరిశీలించారు. ముందస్తుగా నమూనా విధానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చూపు.. పొదెం వైపు

**-పొదెం జట్టుతో కలిసి మమేకమైన యువత పట్టు**
**-తనదైన శైలిలో ఏజెన్సీలో పర్యటిస్తున్న పొదెం కృష్ణప్రసాద్**
**-ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న వైనం**
**-ములుగు నుంచి ఎన్నికల బారిలో నడుము బిగించే**





**తాడ్వాయి ప్రభాతవార్త:**
ఏజెన్సీ గ్రామంలోని ప్రజలు కొత్త నాయకుడి కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామంలో పుట్టి పెరిగి అన్ని వర్గాల ప్రజలతో అనుబంధ సంబంధలు ఉన్నాటు వంటి వ్యక్తి అయితే ఏజెన్సీలో నెలకొన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తాడు. ములుగు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రజలకు పొదెం కృష్ణప్రసాద్ ఉపాధ్యాయుడు తెలియని వారు ఉండారని చాలా మంది అంటున్నారు. పేద కుటుంబంలో జన్మించి పేదలంటే మామకారం ఉంటుంది. అందుకోసం గ్రామంలో పర్యటించి ప్రజలను కాలుస్తున్నారు. కాటపురం ఏరియాకు నాలుగురోజుల క్రితం వచ్చారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువకులు ఆప్యయంగా పలకారించారు. అన్ని రంగాలలో తెలిసినటువంటి అనుబ వైద్యులు ఇతని తండ్రి రైతు కుటుంబం నుండి ఎదిగి ఉపాధ్యాయుడుగా వెలాది మంది విద్యార్థులను ప్రతిభ వంతులను చేసేను. తండ్రి రైతుగా ఎదిగానప్పటికి తనయుడు ఉపాధ్యాయుడి ఉపాధి చెప్పాటి ఆదివాసీ ఉద్యోగుల నుంచి రాష్ట్ర బాధితులుగా ఎదిగా ఆరులోపలనే అధ్యక్షులుగా ఇటీవలనే ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివాసీ ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘాలన్నిటికి, గిరిజన సంఘాలన్నిటికి నోట్లో నాలుక వలనే మెదులునునూ. అందరి అభిమాన చూడగలను

**- ఏజెన్సీ గ్రామాలలో పర్యటన, ప్రజల సాధకబాధకలు**

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం లింగాల బంధల గ్రామపంచాయతీలో గల పోచపురం అల్లిగూడెం బొల్లెపెల్లి ఒడ్డుగూడెం నర్స పురం గ్రామాలలో మూడురోజులపాటు పర్యటిస్తున్నారు. ఇక్కడి సమస్యలను చెప్పాగా తప్పకుండా పరీక్షస్తానని తెలిపి భరోసా ఇచ్చారు. చీకటి అందంగా పిలువబడే లింగాల ఏరియాను 100 సంవత్స రాల కాలంగా ఎవరు పట్టించుకున్న దకదాలు లేవని తెలిపారు. పొదెం కృష్ణప్రసాద్ వెళ్లాడంతో అక్కడి గిరిజనులు అప్యాయంగా పలకారించారు. బంధల గ్రామాలలో రెండవ రోజు పర్యటించి అందరిని కలుసుకుని మాట్లాడారు. దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దాకా నిద్ర పోనాని తెలిపారు.

**-తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ కన్వీనర్‌గా పనిచేసారు. పొదెం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో యువజన సంఘలు, కాలేజిల విద్యార్థులు, పట్టణంలోని సంబద్ద వర్గాల ప్రజలతో కలిసి ఉద్యమం నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించారు. అన్ని వర్గాల ప్రజలతో చెయ్యిచెయ్యి కలిపే విధంగా నడుచుకున్నారు. రాబోయే ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ తరపున ఎన్నికల బారీలో నిలిచి ప్రజలను కలుసుకుంటున్నాట్లు తెలిపారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి



**బచ్చన్నపేట, జనవరి17 ప్రభాతవార్త :**
నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థిక స్వాలాంబనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచస్తుందని జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశాల మేరకు మండలకేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు అయిన కొన్నె గ్రామానికిచెందిన స్థానిక ఎంపీటీసీ మల్గా సిద్దిరాములు రూ.96 వేలు, లక్ష్మీ రూ.52వేలు, పోచన్నపేట గ్రామానికి చెందిన జుల కమలమ్మ రూ.56వేలు, రామలక్ష్మారెడ్డికి రూ.11వేలు, ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన పద్మకు రూ.60వేలు, రావుల కృష్ణారెడ్డికి రూ.18వేలు, చిన్నరామన్‌చరల గ్రామానికి చెందిన నిమ్మ హరీష్‌కు రూ.28వేలు, కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీలతకు రూ.60వేలు, బండనాగారంకు చెందిన శివరాత్రి యాదలక్ష్మీకి రూ.12వేలు, సాల్వాపూర్ గ్రామానికిచెందిన నర్సయ్యకు రూ.58వేలు విలువైన చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గిరబోయిన అంజయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్యగౌడ్, గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అహ్మద్ కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకట్, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందంరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, జిల్లా సందీప్‌కుమార్, బొమ్మెన సందీప్‌గౌడ్, మామిడాల ఐలయ్య, గంధమల్ల ఇస్తారి, గుర్రాల అనిల్‌రెడ్డి, బండనరేష్,సురేష్ పాల్గొన్నారు.

# ఇండ్లుకేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా



**జనగామ, జనవరి17 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో ఇండ్ల స్థలాలు, ఇండ్లు తక్షణమే కేటాయించాలని, పట్టాలు ఇచినచన వారికి స్థలం చూపించాలని లేదా తామే ఆక్రమిస్తామని మంగళవారం పట్టణంలో మహిళలు పెద్దఎత్తున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యమ్రానికి సీపీఐ పార్టీజిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ జనగామలో మూడువేల మంది నిరుపేదలకు కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారి, వారికి వెంటనే డబుల్‌బెడ్‌రూంఇండ్లు ఇవ్వాలని, అర్హులైన వారందరిని ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్, సొప్పరి సోమయ్య, పట్టణ కార్యదర్శి గుర్రం మధు, నల్ల పెద్దమైసయ్య, కొత్తసుధాకర్‌రెడ్డి, ఉదరి వెంకటాద్రి, నాగరాజు, టైలర్ వరలక్ష్మీ, కందాల యాదలక్ష్మీ, కొంపల్లి వజియ, దేవుపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి టీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి



**దేవరుప్పుల, జనవరి17 ప్రభాతవార్త :**
నేడు ఖమ్మంలో జరిగే టీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని దేవరుప్పుల మండల పార్టీ నాయకులు మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జడ్పీటీసీ పల్లా సుందరాంరెడినడ, ఎంపీపీ పల్ల భార్గవి మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుగులేని నేతగా ఆవిర్భవించిన రాష్ట్ర సీఎం కేసీఆర్ చేస్తున్న కార్యక్రమానికి బుధవారం ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు అధికసంఖ్యలో పాల్గొనేందుకు దేవరుప్పుల మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. మీటింగ్‌కు గ్రామ గ్రామాన కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికసంఖ్యలో పాల్గొనాలని సూచించారు.




# అనాథ పిల్లల హక్కులకై కృష్ణ మాదిగ పోరాటం

**జన్ను రవి మాదిగ**



**ములుగు, జనవరి 17, ప్రభాతవార్త :**
ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు ములుగు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో అనాధ పిల్లల కేంద్రాన్ని మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ అధ్యక్షతన వహించగా ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ హాజరై మాటా్లడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అనాధ పిల్లల సంక్షేమానికి 7 సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను తంగలో తొక్కి కల్లబొల్లి మాటలతో కాలమెల్లదీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అనాధ పిల్లలకు స్మార్ట్ కార్డులు మంజూరు చేయాలని, అనాధ పిల్లల సంక్షేమాన్ని స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని ప్రభుత్వం బడ్జెట్‌లోని కొంత బడ్జెట్‌ను అనాథ ఆశ్రమాలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోర జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడరి సాంబయ్య, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు నద్దునూరి రమేష్ మాదిగ, వర్డ్ సంస్థ ప్రధాన నిర్వహకురాలు రేజీ చాకో, సిస్టర్ జోలి, సంస్థ కో ఆర్డినేటర్ తాడెం మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన



**జనగామటౌన్, జనవరి17 ప్రభాతవార్త :**
కేజీబీవీలలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్స్‌కు సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఖాళీపోస్టులను భర్తీచేయాలనేతదితర డిమాండ్లతో ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నాన్‌టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షురాలు గోపగోని జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లకార్డులు, బ్యానర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాన్‌టీచింగ్ వర్కర్స్‌కు సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఖాళీపోస్టులను భర్తీచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యండిమాండ్లను పరిష్కరించాలని కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్.పద్మ, జనగామ జిల్లా కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

# వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలి

**పాలకుర్తి, జనవరి17 ప్రభాతవార్త :**
వ్యాపారం మరింత అభివృద్ధి జరిగి ఆర్థికంగా బలోపేతం కావాలని పాలకుర్తి సర్పంచ్ వి.యాకంతరావు అన్నారు. మండలకేంద్రంలోని కొడకండ్ల క్రాస్ రోడ్ చౌరస్తాలో కత్తుల యాకయ్య నూతనంగా ఏర్పాటు చేసిన కేవై రియల్ రిలీఫ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పురుషోత్తం, వార్డు సభ్యులు అనిత యుగంధర్, పెనుగొండ ఎలేంద్ర రమేష్, బుర్ర కుమార్, కమ్మగాని కుమార్, ఎండి.సలీం, కొంగరి ఐలేని ఎండి.వహీద్, సోం మల్లయ్య, కమ్మగాని చుక్కసారయ్య, కర్ణాకర్, నాగన్న, సుధాకర్, వెంకన్న, శ్రీనివాస్, అంజనేయులు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## వీరభద్రుని బ్రహ్మోత్సవాల్లో త్రిశూల స్నానం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 17:**

మకర సంక్రాంతి పర్వదినం సంధర్బంగా కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్స వాల్లో బాగంగా మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు మంత్రపూర్వకంగా స్వామి వారికి మంగళకరమైన త్రిశూల స్నానం నిర్వహించారు. పాలక వర్గ సభ్యులు కళశాలను శిరస్సు పై పెట్టుకుని ఊరేగింపుగా బొంతుపల్లి వీరభద్ర స్వామి ఆలయానకి సంబందించిన వీర శైవలులు నృత్యాలతో ఆటయ పుష్కరుని వద్దకు చేరుకున్నారు. అనంతరం వీరభద్రునికి అష్ఠభైరవ అర్చన నిత్యాపాసన రుద్రహోమం శక్తి హోమం మహా పూర్ణావతి అర్పించారు. మహాకుంబాభిషేకం కుంభ ఉద్వాసన పల్లేరం నిర్వహించి మేళ తాళాల నడుమ భక్తుల కోలాహలం మధ్య పవిత్ర పుష్కరణ చేరుకుని వీరభద్రుని దివ్య మంగళ ఆశిస్సు లు అందుకున్నారు. శాంతి మంత్ర పూర్వకంగా నిర్వహించిన దివ్య మంగళ స్నానంతో భక్తులకు శరీర గుంతలు శత్రు రోగ రుణ భాదలనుండి విముక్తి లభిస్తుందని భక్తులు తరతరాలుగా నమ్ముతున్న ఆచారం. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవి, ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ అభివృద్ధి కమటి చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, పాలక వర్గ సభ్యులు బక్తులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## చెదలు పడుతున్న హౌజింగ్ బోర్డు రికార్డులు

### వెంకటాపూర్ హౌజింగ్ బోర్డు భవనంలో
### రికార్డులను ఎలుకలు, చెదలు తింటున్న వైనం






**వెంకటాపూర్, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండల కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కార్యాలయంలో రికారు ్డలు చెదలు పడుతున్నాయి. రికార్డులను కాపాడాల్సి న సంబంధిత అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. వెంకటాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన భవనం ఏర్పాటు చేశారు. ఈ భవనంలో హౌజింగ్ బోర్డు అధికారులు వెంకటాపూర్ మండలానికి సంబంధించి ప్రభుత్వం నిరుపేదలకు నిరి ్మంచే ఇండ్ల వివరాలను ఏఈ, సూపర్‌వైజర్ లు రికార్డుల్లో నమోదు చేసి నిర్వాహణ చేసేవారు. ప్రస్తుతం హౌజింగ్ బోర్డు శాఖ లేకపోవడం, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మాణం చేయడంతో ఆ భవనాన్ని ఎవరు పట్టించుకోవడం లేదు. అయితే మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోని ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రత్యేక భవనంలో ఉన్న రికార్డులు అన్నీ చెదలు పట్టిపోతున్నాయి. మండలానికి సంబంధించిన రికార్డులు, ఫైళ్లు ఒక గదిలో చెత్తకుప్పలా పడి ఉన్నాయి. ఈ రికార్డులను చెదలు పట్టడంతో పాటు ఎలుకలు కొడుతూ నానాశనం చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ రికార్డులతో అవసరం లేకపోవచ్చు గాని అవసరమైనప్పుడు ఎక్కడికి పోతారనేది ప్రశ్నార్థకం, ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రికార్డులను చెదలు, ఎలుకల బారినుండి కాపాడి భద్రపర్చాల్సి న అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## వేముల రోహిత్ వర్ధంతి రోజున ఘన నివాళి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 17:**

ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ ఆధ్వర్యంలో వేముల రోహిత్ 7వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొని ఆయన పటానికి పూలమాల వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మతోన్మాదులు కుట్రలకు హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సి టీలో ధళిత రీసెర్చ్ స్కాలర్ వేముల రోహిత్ ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సి టీలో పిహెచ్‌సి స్కాలర్‌ను నిలిపి వేసి దళిత విధ్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేశారని అన్నారు. యూనివర్సి టిలో దళితులకు రావాల్సి న ఫెలోషిపులను వైస్ ఛాన్స లర్ నిలిపి వేయడాన్ని నిరసిస్తూ వివిద రూపాల్లో నిరసనలు చేపట్టినందుకు



వేముల రోహిత్‌పై సస్పెన్షన్ వేటే వేయడంతో ఆగ్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఏరియయ కార్యదర్శి ఉసిల్ల కుమార్, అద్యక్షులు జన్ను భరత్, ఉఫాధ్యాక్షులు సింగారపు ప్రకాశ్, సహాయ కార్యదర్శి చిట్యాల మౌనిక, జన్ను ప్రవీణ్, మైదం సంజీవ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విధ్యార్థులు అపూర్వ సమ్మేళనం

**వేలేరు ప్రభాతవార్త జనవరి 17:**

వేలేరు మండలంలోని మల్లికుదుర్ల జడ్పి ఉన్నత పాఠశాలలోని 2006 2007 పూర్వ విధ్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి తీపి జ్ఞాపకాలను, చేసిన అల్లర్లను, వేసిన వేశాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంకంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాద్యాయులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను విధ్యారులతో పంచుకుని వారితో పాలు ఆటపాటల్లో మునిగి పోయారు. అనంతరం విజయభారతి, శాంతయ్య, రామ్మోహన్, తిరుపతి రెడ్డి, శ్యాం సుంధర్, శరబందం, లలిత, మల్లన్న, విజెందర్ రెడ్డి, తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి గురు భక్తిని చాటుకున్నారు.



## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బదిలీలతో పాటు పదోన్నతులకు కూడా అవకాశం ఉంది. సర్వీస్ రూల్స్ సంబంధిత ఉన్నత శాఖ అధికారులు రూపొందించిన నేపథ్యంలో, 10 సంవత్సరాల సర్వీస్ ఒకేచోట పూర్తి చేసినందున పదోన్నతులు కల్పించాలని వారు కోరుతున్నారు. దీంతో షెడ్యూలు ప్రకటనకై ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లలో 106 మంది రెగ్యులర్ ప్రిన్సి పాల్స్ ఉన్నారు. మిగిలిన 88 పాఠశాలల్లో ఇంచార్జి ప్రిన్సి పాల్స్‌ను నియమించి కొనసాగిస్తున్నారు. 2522 పిజిటి పోస్టులు ఉండగా 1994 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 528 పోస్టులలో పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారు. 1164 టిజిటి పోస్టులకు గాను 732 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 392 పోస్టులలో పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 475 కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన 5238 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరు బదిలీలు కూడా చేపడతామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరికి కూడా పదోన్నతులు కల్పించాలంటే సర్వీస్ రూల్స్ రూపొందంచాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని వేచి చూస్తున్నారు. కెజిబివిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొంత కాలంగా సర్వీస్ క్రమబద్ధీకరించాలని, బదిలీలు చేపట్టాలని అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న ఆందోళనలకు స్పందించిన ప్రభుత్వం బదిలీలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇకపోతే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇందులో సుమారు 35 వేల నుండి 40 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీ అయ్యే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఎస్‌జిటిలు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులుగా పదోదన్నతులు పొందనున్నారు. వీరితో పాటు పిఇటిలు, పండిట్‌లకు కూడా పదోన్నతులు కల్పించనున్నారు. వీరి విషయ ంలో ఎలాంటి ఇబ్బందులు లేనందున బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగే అవకాశ ముంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు 2015లో పదోన్నతులు, 2018లో బదిలీలు చేపట్టారు. ఏడు సంవత్సరాల తరువాత పదోన్నతులు, నాలుగేళ్ల తరువాత తిరిగి బదిలీలు జరగనున్నాయి. 317 జీవో ప్రకారం బదిలీ అయిన వారికి జరగబోయే బదిలీలు, వర్తించవని ప్రభుత్వం ప్రకటించింది. వీంతో వారు కూడా తాము తీర ప్రాంతాల్లో పనిచేస్తున్నందున బదిలీలకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత ్వం ఏమి చేయనుందో వారు వేచి చూస్తున్కానరు. ఏది ఏమైనప్పటికీ బదిలీల, పదోన్నతుల షెడ్యూలు ప్రకటించి ప్రక్రియను వెంటనే పూర్తి చేసినప్పటికీ ఈ విద్యా స ంవత్సరం పని దినం రోజున ఉపాధ్యాయులు రిలీవ్ కావాల్సి ఉంటుంది.

## ప్రతిభకు అడ్డుగా పేదరికం

### ఆదుకుంటే జాతీయస్థాయికి

**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**



ఆ క్రీడాకారిణి తన ప్రతిభను ప్రదర్శించడానికి ఆమె పేదరికమే ఆమెకు అడ్డొస్తోంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన కళను ప్రదర్శించే అవకాశాలు వస్తున్నప్పటికీ వాటిని అందుకునే ఆర్థిక సో ్థమత లేని పరిస్థితిలో నిస్స హాయతతో నిట్టూరుస్తోంది. ఆర్థికంగా ఆదుకొని చేయూతనిచ్చే వారుంటే తన సత్తా ఎమిటో చూపిస్తానంటోంది ఆ బాలిక. గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన గొడిశాల అంకిత తైక్వాండో క్రీడలో దిట్ట. ఈ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీల్లో తన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాధించింది. అదే సమయంలో జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికైంది. కాని ఇక్కడే ఆమెను దురదృష్టం వెంటాడుతోంది. ఉత్తరప్రదేశ్‌లో జరిగే ఈ జాతీయస్థాయి పోటీలకు వెళ్లి పాల్గొ ్గనేందుకు అవసరమైన ఆర్థిక స్థోమత లేని అంకిత ఏమీ చేయలేని నిస్స హాయ స్థి తిలో సాయమందించే వారి కోసం ఎదురు చూస్తోంది. తన ఆవేదనను మీడియా ద్వారా సమాజానికి తెలపాలనే ఆలోచనతో మంగళవారం స్థానిక విలేకరుల ముందు తన భాధను వ్యక్తం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లి పోటీల్లో పాల్గొని రావడానికి రూ.40 వేలు ఖర్చు వస్తుందని, తమది నిరుపేద దళిత కుటుంబం కావడం వల్ల తన తల్లిదండ్రులు అంత మొత్తాన్ని సమకూరే ్చ పరిస్థితిలో లేరని ఆవేదనతో తెలిపింది. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన ప్రతిభను జాతీయస్థాయిలో ప్రదరి ్శంచే అవకాశం కోలో ్పవలసివస్తున్నదని, ఈనెల 26న జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో తాను పాల్గొనేందుకు దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. సహృదయంతో ముందుకొచ్చే వారు ఎవరైనా ఉంటే 9701275451, 9949512440 నంబర్లకు ఫోన్‌పే ద్వారా అందజేయాలని అంకితతో పాటు ఆమె కుటుంబ సభ్యులు, బంధువలు విజ్ఞప్తి చేసారు.

## కార్మిక నాయకునికి ఘన నివాళి



### జిల్లా అధ్యక్షుడు మూల వీర నర్సి ంహులు

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 17:**

భవన నిర్మాన రంగాల కార్మిక సంఘం కార్మిక నాయకుడు వేలేరు మండలం చాపల తండా గ్రామానికి చెందిన అజ్మీర లక్ష్మన్న గత కొద్దిరోజులుగా అనారోగ్యం బారిన పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న హన్మకొండ జిల్లా బిఎన్ఆర్‌కెఎస్ అధ్యక్షుడు మూల వీర పర్సి ంహులు పలువురు నాయకులతో కలిసి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్మిక కుటుంబాలకు ఎలంటి ఇబ్బందులు ఎదురైనా సంఘం ఆద్వర్యంలో ఎప్పుడూ అందెబాటులో ఉంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శులు జేరిపోతుల బిక్షపతి, వంగాల సంపత్, మండల కన్వీనర్ మాలోతు రవి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్‌లు, నిర్మాణాలపై కఠిన చర్యలు

## నగర మేయర్ గుండు సుధారాణి

## ఉపకమీషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

జీడబ్ల్యుఎంసీ పరిధిలోని అనధికార లేఔట్‌లు నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో మంగళవారం పట్టణ ప్రణాళిక అధికారులతో అనధికార లే ఔట్లు నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు సులువుగా, వేగవంతంగా భవననిర్మానాల అనుమతులు పొందుటకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ టీఎస్ బిపాస్‌ను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, భవన నిర్మాణానికి టీఎస్‌బీపాస్‌లో ధరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. అనధికార లే ఔట్లు, నిర్మాణాలు జరగకుండా కఠినంగా వ్యవహరించి బల్దియా ఆదాయం పెరిగేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. 26 ఆగస్టు 2020 తర్వాత అనధికార లేఔట్లు జరగకుండా చైర్మెన్లు, టీపీబీఓలు వారి వారి డివిజన్ల క్షేత్రస్థాయిలో ప్రతి రోజు తిరిగి గుర్తించాలన్నారు. అనుమతి లేని లే ఔట్లు, బఫర్ జోన్‌లలో నిర్మించే భవనాలు, డీవియేషన్ల వివరాలు పై అధికారులకు తెలియజేసి నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నపుడే తొలగించాలని పేర్కొన్నారు. ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉందని అధికారిక, అనధికారిక లే ఔట్ల మధ్య గల ప్రయోజనాల గురించి నగర ప్రజలకు వివరించి చైతన్య పర్చాలన్నారు. అనధికార లనుమతి లేని లే ఔట్‌లో ప్లాట్ల కొనుగోలు వల్ల విక్రయదారునికి ఎన్నో నష్టాలు కలుగుతాయని, స్థలాల క్రయవిక్రయాల యాజమాన్య హక్కులలో చట్టపరమైన సమస్యలు తలెత్తుతాయని, టీఎస్ బీపాస్‌లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, రోడ్లు, మంచినీటి సరఫరా, మురుగు కాల్వల స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరగదన్నారు. బ్యాంకు వారు లోన్ మంజూరు చేయరని తెలిపారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ వెంకన్న, ఉప కమీషనర్లు శ్రీనివాస్ రెడ్డి, జోనా, డిసిపి ప్రకాష్ రెడ్డి, ఏసీపీలు శ్రీనివాస్ రావు, బషీర్, టీపీఎస్‌లు శ్రీకాంత్, అనిల్ కుమార్, తేజస్విని, వెంకటరమణ, సంధ్య, టీపీబీఓ ఖాజా షరీఫ్, నరేందర్, రాజు, తేజస్వినీ పాల్గొన్నారు.




## ఇంటింటికీ ఆరె సంక్షేమ సంఘం క్యాలెండర్



నడికూడ,ప్రభాతవార్త:

ఆరెకుల ఐక్యత కోసం ఆరెకుల సంఘం హన్మకొండ జిల్లా కమిటీ రూపొందించిన 2023 క్యాలెండర్‌ను నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్ ఆధ్వర్యంలో మండలంలోని సర్వాపూర్, కౌకొండ, ధర్మారం, నడికూడ, ముస్తాలపల్లి, చర్లపల్లి, పులిగిల్ల, వరికోల్, నర్సక్కపల్లి, గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి ఖండేరావు, వరికెల కిషన్‌రావు హాజరయ్యారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆరెకుల సంఘం క్యాలెండర్‌ను ఆరెకుల బంధువులకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు చట్ట సభలో అవకాశం కల్పించలేదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆరె కులస్థులకు ఐదు స్థానాల్లో చట్ట సభలలో తప్పక అవకాశం కల్పించాలని రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయాలని కోరడం జరిగిందన్నారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 19 న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి జయంతి వేడుకలు ప్రభుత్వం తరుపున నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాంకె రాజు, మండల కమిటీ సభ్యులు వివిద గ్రామాల కమిటీ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన కార్పోరేటర్లు

పోచమ్మమైదాన్, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ ఆటోనగర్‌లోని మట్వాడ కొత్తవాడ పరిధిలకు చెందిన స్మశాన వాటికలో ప్రజల సౌకర్యార్థం కొలిపాక సంధ్య జ్ఞాపకార్థం వారి భర్త కొలిపాక వెంకటస్వామి నూతనంగా వాటర్ ట్యాంక్ స్నానాల గది నిర్మించడం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపి జిల్లా యువ నాయకులు, 23వ డివిజన్ ఆడెపు శ్రీనివాస్, స్థానిక కార్పోరేటర్లు బస్వరాజు కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోచిప్ప వెంకటేశ్వర్లు, ఎండీ మస్తాన్, వరంగల్ ఎరుపుల అంజయ్య యాదవ్, సిరిబోయిన రాజు, దామెర సర్వేశ్, పాక అంజి, కొండసూరన్న, బండారి సదానందం, పాక శ్రీను, కొండ సారంగం, చాగంటి శ్రీనివాస్, అబ్రహం, కొలిపాక రమేష్, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కోతుల బెడదకు పరిష్కారం పారిశుధ్య పనుల పర్యవేక్షణ



పోచమ్మమైదాన్, జనవరి 17, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం 13వ డివిజన్‌లోని నవయుగ కాలనీలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో డ్రైనేజీలో పేరుకుపోయి ఉన్న మట్టి దిబ్బలను రోడ్ల పక్కన పెరిగి ఉన్న పిచ్చి చెట్లను తీయిస్తూ మున్సిపల్ కార్మికుల పనితీరును పర్యవేక్షించిన స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి. అనంతరం కాలనీలలో కోతుల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారంతో వాటిని బంధించే దిశగా కోతుల బోన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే చల్లా సమావేశం

### గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలి

నడికూడ,ప్రభాతవార్త:

రాబోయే కాలంలో పరకాల నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని వారి నివాసంలో నడికూడ మండలంలోని సర్వాపూర్, పులిగిల్ల, నర్సక్కపల్లి, వరికోల్, రాయపర్తి, నార్లాపూర్ గ్రామాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేయడంలో సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి అవగాహన కల్పించడంలో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. రాష్ట్రంలో మత విద్వేశాలు రెచ్చగొట్టడమే బీజేపి ఏకైక ఎజెండాగా పెట్టుకున్నదని వారి కుట్రలను ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న విషప్రచారాలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. అసత్య ప్రచారాలను ధీటుగా ఎదుర్కోవాలని కోరారు.గులాబి జెండా నీడలోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రత్యర్థులపై యుద్ధం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

## ఆలయభూముల కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### ఆంజనేయ స్వామి ఆలయ భూమి కబ్జాచేయడం దారుణం

### నగరంలో అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అంతులేదు

### వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు





వరంగల్ ప్రభాతవార్త జనవరి 17న

గ్రేటర్ వరంగలన మహానగరంలో అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకుల భూకబ్జాలకు అంతే లేకుండా పోతుందని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం లేబర్ కాలని ఎస్ఆర్ నగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయం భక్తుల సౌకర్యార్థంకు సంబందించిన స్థలాన్ని స్థానిక కొందరు అధికార పార్టీకి చెందినవారు కబ్జా చేయడాన్ని వ్యతిరేకించి స్థానిక ప్రజలు గుడి ప్రక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ ఆలయాన్ని స్థానిక బిజెపి నాయకులతో కలిసి కుసుమ సతీష్ బాబు పర్యటించి వివరాలు అడిగి తెలుసుకుని వారితో పాటు నిరసనలో నాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత నుండి వరంగల్ మహానగరంలో అదికార పార్టీ నాయకుల కబ్జాలకు హద్దూ అదుపు లేకుండా పోయిందని అన్నారు. దీనికి తోడు ఎమ్మెల్యేలు భూకబ్జాలకు పాల్పడుతున్న తమ అనుచరులకు నాయకులను సమర్థించడం అక్రమ కట్టడాలను ఆపడానికి వచ్చిన అధికారులను బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. నగరంలో ఎక్కడ చూసినా నాలాలు, రోడ్లు ప్రభుత్వ స్థలాలు ఎక్కడ కనిపించినా కబ్జాలకు పాల్పడుతున్నారని, ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి తోడు పోలీసులు సైతం వత్తాసు పలికి అక్రమ కేసులు బనాయించడంతో అధికార పార్టీ నాయకులు రెచ్చి పోతున్నారని అన్నారు. ఈ కబ్జాపై వరంగల్ కలెక్టర్‌కు స్థానిక తహశీల్దార్‌తో మాట్లాడడం జరిగిందని విచారణ జరిపి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ స్థలం తిరిగి ఆలయానికి ఇప్పించేలేని పక్షంలో నిందితులకు సహాయ సహకారాలు అందిస్తే స్థానిక ప్రజలతో ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మండల పార్టీ అధ్యక్ష రేసులో పెండ్యాల తిరుపతి

ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 17:

ఎల్కతుర్తి మండలానికి చెందిన పెండ్యాల తిరుపతి పేరు మండల పార్టీ శ్రేణుల్లో జోరుగా వినిపిస్తుంది. 25సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సుధీర్ఘ సేవలకు అవకాశం ఇవ్వాలని పార్టీ శ్రేణులు, మండల ప్రజలు అభిమానులు కోరుతున్నారు. ప్రస్తుతం ఆయన మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నాడని పార్టీ బలోపేతం కావాలంటే సమర్థవంతమైన తిరుపతి లాంటి నాయకుడు కావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వం, జిల్లా నాయకులు సముచిత నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## సీసీ రోడ్డు ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్

పోచ్చమ్మమైదాన్, జనవరి 17, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పోచమ్మమైదాన్ ఇండియన్ పెంథకోస్ట్ చర్చ్ వెనక కాలనీలో 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమార్ చేతుల మీదుగా సీసీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ప్రశాంత్ ఏఈలు, డీఈలు, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్పోరేటర్ బస్వరాజు కుమార్ చొరవతో సీసీ రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభించడం సంతోషంగా ఉందని ఇందుకు గాను స్థానికప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఖమ్మం బహిరంగసభను విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి17 ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లాకేంద్రంలో నేడు బుధవారం జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని దేశమంతా కేసీఆర్ నాయకత్వం కోరుకుంటుందని అందులో భాగంగానే టీఆర్‌ఎస్‌పార్టీ బీఆర్ఎస్ గా రూపాంతరం చెంది దేశ రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకరాబోతుందన్నారు. అందులో



భాగంగానే భారత రాష్ట్ర సమితి మొట్టమొదటి బహిరంగసభ ఈనెల 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతుందని ఈ బహిరంగ సభ ద్వారా యావత్ దేశానికి భరోసా కల్పించబోతుందని మన పార్టీ బలాన్ని దేశానికి తెలిసేలా కనీవిని ఎరుగని రీతిలో ఈ సభను విజయవంతం చేయాలని అందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో కృషిచేసి ఈ సభను విజయ వంతం చేయాలని గ్రామంలో అధికసంఖ్యలో కార్యకర్తలు బయలుదేరి మన పార్టీ బలం నిరూపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాస్టాం డింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సరిత బాలరాజు, గాదెపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు వెంటనే స్పందించాలి



**జఫర్‌గడ్, జనవరి17 ప్రభాతవార్త :**
మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు వెంటనే స్పందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మండలకేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం గుండెబోయిన రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ సర్పంచ్, ఉపసర్పంచ్ సంబంధిత అధికారులు కలిసి సుమారు 25లక్షల అవినీతి జరిగినట్లు సంబంధిత అధికారులకు వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, పీఆర్ఏఈ కలిసి దొంగ బిల్లులు సృష్టించి 25లక్షలు అవినీతి చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిధులు గ్రామానికి సక్రమంగా ఉపయోగించుకోకుండా అందరు కలిసి గ్రామ నిధులు తిన్నట్లు తెలియచేశారు. సంబంధిత అవినీతిపై అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజాసంఘాలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాటా సుధాకర్, ఎండి.షబాన, యాతం సమ్మయ్య, ఎస్కె ఎగ్బాల్, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతస్థితిలో రాణించాలి



**-డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి**

**జనగామ రూరల్, జనవరి17 ప్రభాతవార్త :**
తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా విద్యార్థులు ఉన్నతస్థితికి చేరాలని సీజేఐటీ డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి అన్నారు. జనగామ యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్‌డేను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాటాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాటాడుతూ విద్యార్థులు పై చదువులు కొనసాగిస్తూ నిరంతరం కష్టపడుతూ సమాజం గర్వించే ఇంజనీర్లుగా తయారు కావాలని, నేర్చుకున్న జ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బిటెక్ రెండవ సంవత్సరం విద్యార్థులు డ్యాన్సలతో అలరించారు. కార్యక్రమంలో డిప్లమా విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన కూనూరు గ్రామస్థులు



**జఫర్‌గడ్, జనవరి17 ప్రభాతవార్త :**
మండలంలోని కూనూరు గ్రామం నుంచి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అయినవోలు శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారికి సంప్రోక్షన రోజు శ్రీ ఉమామహేశ్వర భక్తాంజనేయ స్వామివారికి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్, ఎంపీటీసీ సంధ్య శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలోని 500మందితో అంగరంగవైభవంగా పట్టువస్త్రాలతో వెళ్లి స్వామివారికి సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ నెల్లుట్ల అజయ్‌కుమార్, పల్లెపాటి జైపాల్‌రెడినడ, చేగొండ రమేష్, నరహరి, ఉపసర్పంచ్ ఆలయ పూజారి కల్వకుర్తి సదావివుడు, గారాలు అధికంగా ప్రజలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన కారు..



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి17 ప్రభాతవార్త :**
మండలంలోని రాఘవాపూర్ గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి హన్మకొండకు వెళ్లుతున్న టీఎస్ జీ 2466నంబరు గల కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని హన్మకొండ నుంచి హైదరాబాద్ వెళ్లుతున్న టీఎస్ 03 ఈఎక్స్ 2011నంబర్‌గల కారును ఢీకొట్టింది. ఈ సంఘటనలో రెండు కార్లలో ప్రయాణిస్తున్న సొల్లేటి అజయ్‌కుమార్, అమలాద్భవిలకు స్వల్పగాయాలు కాగా, పత్రి నాగలక్ష్మీ, వేదాస్ అభినవ్ అనే బాలుడికి తీవ్రగాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## జనగామ వార్త

# పాలకుర్తి నుంచి పోటీ చేయను

**-జంగా రాఘవరెడ్డి**



**రఘునాథపల్లి, జనవరి17 ప్రభాతవార్త :**
అధిష్టానం ఆదేశిస్తే జనగామ లేదా హన్మకొండ నుంచి పోటీ చేస్తానని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎఎస్‌ఆర్ గార్డెన్‌లో జరిగిన మండల కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జంగా రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ పాలకుర్తి నుంచి పోటీ చేయనని, అక్కడి కార్యకర్తలకు వివరించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ జనగామ లేదా హన్మకొండ నుంచి అధిష్టానం టికెట్ ఇవ్వని పక్షంలో కార్యకర్తగానే ఉంటానని కాంగ్రెస్‌పార్టీ ని వీడేది లేదని అన్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలను గెలిపించుకునే పూర్తి బాధ్యత తీసుకుంటానని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ఉండి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. పీసీసీ ఇచినచన హత్ సే హత్ కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేద, సామాన్య ప్రజలు సంతోషంగా ఉన్నారని కేసీఆర్ ప్రభుత్వంలో దోపిడి, అక్రమాలకు పాల్పడుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి కేసీఆర్ కుటుంబం ఆర్థికంగా బలపడడానికి సీఎం పనిచేస్తున్నాడని అన్నారు. ప్రతీ పేదవాడి కలను సాకారం చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అన్నారు. అధిష్టానం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షున్ని నియమించే వరకు పాత అధ్యక్షుడు కమిటీలో పనిచేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర, గంగారపు అమృతరావు, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, నరేందర్, లింగాల జగదీష్‌చందర్‌రెడినడ, గాదెరమేష్, గాదె మహేందర్‌రెడ్డి, నీలం యువరాజ్, రంగమ్మ, బిక్కునాయక్, లింగాల జోగారెడ్డి, విజయమేరి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**పాలకుర్తి, జనవరి17 ప్రభాతవార్త :**
దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుందని నవ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం వ్యవస్థాపకుడు ఎండి. అజీమ్ అన్నారు. మంగళవారం మండలంలోని బమ్మెర గ్రామంలోని పోతన మందిరంలో నవతెలంగాణ దయన్న దివానయంగుల సేవాసమితి నియోజకవర్గం 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు ప్రభాకరనరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ దివ్యాంగులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, నియోజకవర్గ అధ్యక్షుడు శీల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**జఫర్‌గడ్, జనవరి17 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వాసవి కళ్యాణ మండపంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర, మాజీ పీసీసీ సభ్యుడు గంగారపు అమృతరావు, మాజీ పీసీసీ సెక్రటరీ చేపూరి వినోద్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన పోరాడాలన్నారు. కార్యక్రమంలో మంచాల ఎల్లయ్య, నూకల ఐలయ్య, భిక్షపతి, సదయ్యగౌడ్, వెంకట నర్సింగ్, కృష్ణమూర్తి, రాజ్‌కుమార్, రాజేందర్ పాల్గొన్నారు.

## జాతరకు ఆహ్వానించిన ఆదివాసీ నాయకులు

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త



ఈనెల 20నుండి 22వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట వద్ద జరుగనున్న జాతరకు శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబును మంగళవారం ఆహ్వానించారు. కాగా ఇందుకు సంబంధించిన గోడ ప్రతులను జాతర కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో శ్రీనుబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. జాతరలో లక్ష్మీదేవి కళ్యాణం, బోనాలు, పట్నాలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ బాధ్యులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, తెప్పెల ప్రభాకర్ రెడ్డి, ఆదివారంపేట మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనుబాబు

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వేముల శ్రీశైలం గౌడ్ ఇటీవల అనారోగ్యం భారినపడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి ఓదార్చారు. ఈసందర్భంగా మృతుని సోదరుడు సీనియర్ జర్నలిస్ట్ వేముల బొర్రాజు, శ్రీశైలం గౌడ్ తనయుడు గౌతమ్‌ను ప్రత్యేకంగా కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని శ్రీనుబాబు భరోసా కల్పించారు. ఈపరామర్శలో శ్రీనుబాబుతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కొట్టె శ్రీశైలం, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, నాయకులు సమ్మిరెడ్డి, ఓంసింగ్, కుమ్మరి అశోక్, చీర్ల తిరుపతి రెడ్డి, అజ్మీర శ్రీకాంత్ నాయక్ తదితరులు ఉన్నారు.

## భక్తాంజనేయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గారెపల్లికి చెందిన తోట జయలక్ష్మీ-రాజయ్య దంపతులు మంగళవారం రూ.లక్ష116ల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు ప్రకటించారు. ఈసందర్భంగా రాజయ్య దంపతులకు ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్టె శంకరయ్య, ఆలయ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె రాజేషం, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, గౌరోజు రామన్న, కొట్టె ప్రభాకర్, ఆలయ అర్చకులు మాడుగుల నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.



## కేవిపిఎస్ మండల కమిటీ ఎన్నిక

### -మండల అధ్యక్షునిగా కొలుగూరి రవీందర్

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త




కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సమితి మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు మంగళవారం ప్రకటించారు. మండల అధ్యక్షునిగా గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన కొలుగూరి రవీందర్, గౌరవ అధ్యక్షునిగా నస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన మెరుగు రాజ్, మండల ప్రధాన కార్యదర్శిగా గూడూరు గ్రామానికి చెందిన అరికిల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా చంటి మల్లేష్, సభ్యులుగా సాయిని నియమించారు. అనంతరం వారు మాట్లాడారు. ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే సిద్ధాంతాల మీద ఏర్పడదని, దళితులు అభ్యున్నతికి కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని పునరుద్ఘటించారు.

## బొర్రవాగు హైలెవల్ వంతెనను నిర్మించాలి

### -జెడ్పీచైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌కు వినతి

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల బొర్ర వాగు హైలెవల్ వంతెన నిర్మాణం గురించి జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ–రాకేష్ ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు మోయిజ్ ఖాన్, రవి, శ్రీనివాస్, పిన్నయ్యలు వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో బొర్రవాగు పొంగిపోర్లడం వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగడంతో పాటు ప్రమాదాలు, ప్రాణ నష్టం వాటిల్లుతుందని కావున బొర్రవాగుపై హైలెవల్ వంతెనను నిర్మించాలని జెడ్పీఛైర్‌ఫర్సన్‌ను వినతి ద్వారా పేర్కొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన భూపెల్లి రాజు

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త



కాటారం మండల నూతన తహశీల్దార్‌గా లక్కాకుల జివాకర్ రెడ్డి పదివి బాధ్యతలు చేపట్టగా బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా తహశీల్దార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మెరుగు శేఖర్, బోడ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## జావీద్ కుటుంబానికి సునీల్‌రెడ్డి పరామర్శ

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త

కాటారం మండల మాజీ కో–ఆప్షన్ సభ్యుడు జావీద్ ఖాన్ భార్య షాబినా ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి, కుసుమ నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## ముమ్మరంగా వాహన తనిఖీలు

మహాముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త



మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ జే.నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని కొర్లకుంట గ్రామం వద్ద మంగళవారం వాహన తనిఖీలను నిర్వహించారు. వచ్చి పోయే వాహనాలను నిలువరించి వాహన పత్రాలను తనిఖీ చేసి వివరాలను సేకరించడంతో పాటు అనుమానితులను ప్రశ్నిస్తూ వదిలివేశారు. ఈతనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధు

మల్హార్‌రావు, జనవరి 17, ప్రభాతవార్త



మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన ఏనుగు రాజమ్మ ఇటీవల మరణించగా మంగళవారం మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధు పరామర్శించారు. వారివెంట బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, నాయకులు గోనె శ్రీనివాస రావు, తాజోద్దిన్, కోట రవి గౌడ్, యాదగిరి రావు, సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి, సమ్మయ్య, ముత్తయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట

### -సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పుట్ట మధు

మల్హార్‌రావు, జనవరి 17, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమానికి కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చుల పాలై సిఎంఆర్ఎప్ ద్వారా దరఖాస్తు చేసుకుకున్న మండలంలోని లబ్ధిదారులు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, గోనె శ్రీనివాసరావు, కోట రవి గౌడ్, వాల యాదగిరి రావు, ఎండి తాజోద్దిన్, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, అడ్డూరి కుమార స్వామి, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓసీపీ 2 వోల్వో డ్రైవర్‌లకు వేతనాలు పెంచాలి

*కోల్‌బెల్ట్, జనవరి 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 కాంట్రాక్టర్ ఎస్‌విఈసి కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, వోల్వో డ్రైవర్‌లకు వేతనాలు పెంచాలని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. గత 10 రోజులుగా వోల్వో డ్రైవర్స్ సమ్మె చేస్తుండగా మంగళవారం మద్దతు ప్రకటించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓసీపీ 2 కాంట్రాక్టర్ గత కొంత కాలంగా ఓల్వో డ్రైవర్‌లతో అధిక పనులు చేయిస్తూ, అధిక పనిభారం మోపుతున్నారని శ్రమదోపిడికి



పాల్పడుతుందని ఆరోపించారు. ఇతర ఏరియాల కన్నా తక్కువ వేతనం చెల్లిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. గత కొంత కాలంగా వేతనాల విషయంలో సమ్మె చేస్తున్నప్పటికి సింగరేణి యాజమాన్యం, సదరు కాంట్రాక్టర్ పట్టించుకోవటం లేదని అన్నారు. వోల్వో డ్రైవర్‌ల న్యాయ సమ్మతమైన డిమాండ్‌ల సాధనకు కాంగ్రేస్ పార్టీ మద్దతు ఇస్తుందని, సమస్య పరిష్కారం జరిగే వరకు జరిగే ఆందోళన, పోరాట కార్యక్రమాలకు అండగా నిలుస్తుందని గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఎంఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం

*భూపాలపల్లిరూరల్, జనవరి 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 19న మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరుగుతుందని జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి, కన్వీనర్ గట్ల రాజన్న వెల్లడించారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో ఈనెల 19న మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలు అంశాలపై చర్చించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు బట్టు విజయ్, నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, సురేష్, సత్యం, సిద్దన్న, విజయ, నక్షత్ర, దుర్గప్రసాద్, దేవక్క తదతరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*రాయపర్తి, జనవరి 17, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సదినియోగం చేసుకోవాలని ఇంచార్జి డీఎంహెచ్‌వో మధుసూధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఎంపివో రామ్మోహన్, మండల విద్యాధికారి వెంకటేష్, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, బీఆర్ఎస్ మండల పార్టీ సహాయ కార్యదర్శి తౌడిశెట్టి రామారావు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్‌యాదవ్, పోగుకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కవుతున్న మున్సిపల్ అధికారులు

*భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, కాంట్రాక్టర్‌లతో మున్సిపల్ అధికారులు కుమ్మక్కు అవుతున్నారని వైఎస్సార్ టీపీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. పట్టణంలోని 27వ వార్డులో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డులో నాణ్యత కలిగిన డ్రైనేజీ కాలువలను రాత్రికి రాత్రే ద్వంసం చేసి వాటి స్థానంలో కొత్తగా డ్రైనేజీలు నిర్మించటం ఏమిటని ప్రశ్నించారు. డ్రైనేజీల నిర్మాణం పేరుతో పనులు చేపడుతుండగా మంచినీటి పైపులైను ద్వంసం అయి త్రాగునీరు రావటం లేదని అన్నారు. అంతేకాకుండా డ్రైనేజీ పైకప్పులను ఆయా ఇంటి యజమానులు నిర్మించుకోవాలని షరతు విధిస్తున్నందు వలన ఆర్థిక పరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గత 10 రోజులుగా నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో తవ్విన కాలువల్లో చిన్నారులు, వృద్దులు జారి పడటం జరుగుతుందని, హడావుడిగా నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ పనులను నత్తనడకన చేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ పనులు నాణ్యత కొరవడుతున్నప్పటికి సంబందిత శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని అన్నారు. విలీన గ్రామాల్లో ఎటువంటి అభివృద్ది పనులను చేపట్టకుండా చేసిన ప్రదేశాల్లో పదే పదే నిర్మాణ పనులు చేప్టటడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కస్తూరి రమేష్, దొండపాటి మదుకర్‌రెడ్డి, మోహన్, సారంగపాణి, నరేష్, క్రాంతి, పవన్, రాజు, చంద్రమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వోల్వో డ్రైవర్‌ల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 కాంట్రాక్టర్ ఎస్‌విఈసి కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, వోల్వో డ్రైవర్‌లకు వేతనాలు పెంచాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. గత 10 రోజులుగా వోల్వో డ్రైవర్స్ సమ్మె చేస్తుండగా మంగళవారం మద్దతు ప్రకటించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ ఓసీపీ 2 కాంట్రాక్టర్ గత కొంత కాలంగా ఓల్వో డ్రైవర్‌లతో అధిక పనులు చేయిస్తూ, అధిక పనిభారం మోపుతున్నారని శ్రమదోపిడికి పాల్పడుతుందని ఆరోపించారు. ఇతర ఏరియాల



కన్నా తక్కువ వేతనం చెల్లిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. గత కొంత కాలంగా వేతనాల విషయంలో సమ్మె చేస్తున్నప్పటికి సింగరేణి యాజమాన్యం, సదరు కాంట్రాక్టర్ పట్టించుకోవటం లేదని అన్నారు. వోల్వో డ్రైవర్‌ల న్యాయ సమ్మతమైన డిమాండ్‌ల సాధనకు తమ పార్టీ మద్దతు ఇస్తుందని, సమస్య పరిష్కారం జరిగే వరకు జరిగే ఆందోళన, పోరాట కార్యక్రమాలకు అండగా నిలుస్తామని ప్రకటించారు. ఓల్వో డ్రైవర్‌లను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు రవి, ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, పంచిక మహేష్, సామల మదుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, నాంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కార్మికుల సమస్యలను తెలుసుకున్న నాయకులు

*భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 గనిలో మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి కార్మికులను కలసి వారు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గనిలో కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట బ్రాంచీ నాయకులు ఆర్ శంకర్, పి జగత్‌రావు, రాంచందర్, తిరుపతి, సుదర్శన్, మురళీకృష్ణ, సిహెచ్ నారాయణ, లాలయ్య, నారాయణరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాల నిర్వహణతో జిల్లా అభివృద్ది

*భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాల నిర్వహణతో జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు దోహదపడుతుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం 2,3,4వ స్థాయి సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పలువురు జడ్పీటీసీలు హాజరు కాగా స్థాయి సంఘం సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య , మత్స్య, మైనార్టీ, యూత్ సర్వీస్ శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లేపు శోభ పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*భూపాలపల్లి, జనవరి 16, ప్రభాతవార్త*

తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను జీవో 16లో చేర్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటియుసి ఆద్వర్యంలో డిఎంఅండ్‌హెచ్ఎ డాక్టర్ శ్రీరాంకు వినతి పత్రం అందజేశారు. గత 15 ఏళ్లుగా చాలిచాలని వేతనాలను తీసుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న 2వ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత, మతక్క, మంజుల, సంద్యారాణి, జ్ఞానేశ్వరి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# దళిత ఉపాధ్యాయునిపై దాడిని తీవ్రంగా ఖండించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 17, ప్రభాతవార్త:

ఇటీవల నిజామబాద్ జిల్లాలోని కోటగిరి గ్రామంలో దళిత ఉపాధ్యాయుడైన మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి దేవాలయంలోకి తీసుకెళ్లి బొట్లు పెట్టి గ్రామంలో తిప్పి, కొట్టి, అవమానపరిచిన బిజెపి నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు నాగభవానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ దళితుడైన మల్లిఖార్జున్‌ను కులంపేరుతో అవమానపరిచిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దోషులను వెంటనే శిక్షించాలన్నారు. వినాయకుని పండుగకు చందాలు ఇవ్వలేదని కారణంతో మల్లిఖార్జున్‌పై బిజెపి నాయకులు కక్ష పెంచుకొని



అదునుచూసి ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, మతం పేరుతో ప్రజల్లో చీలికలు తీసుకువచ్చి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. వీటిని ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తోట శ్రీనివాస్, కుర్ర మహేష్, దుర్గారావు, గాడిపల్లి శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న కారు - ఆరుగురికి తీవ్ర గాయాలు

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు ఆటోను కారు ఢీకొనగా ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో పాటు ఐదుగురు ప్రయాణీకులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం బేతోలు, కురవి సమీపాన ఉన్న మూడు గుడిసెల తండ ప్రాత సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి సీరోలు మండలం చిలుకోయిలపాడు గ్రామానికి చెందిన డ్రైవర్‌తో పాటు ఐదుగురు ప్రయాణీకులు ఆటోలో వెళ్తున్న క్రమంలో



మూడు గుడిసెల తండ వద్దకు వెళ్లగానే మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి కురవి మండల కేంద్రానికి వెళ్తున్న కారు ఆటో వెనుకభాగాన్ని ఢీకొనడంతో ఆటో బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయాలవడంతో వెంటనే 108 ద్వారా ప్రథమ చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చ అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ నాయకులతో కలిసి ఆసుపత్రికి చేరుకొని గాయాలైన వారిని పరామర్శించి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఆయన వెంట బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు ధారా బిందు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఉపాధి హామీ పనులు చేపట్టాలి

మరిపెడ, జనవరి 17, ప్రభాతవార్త:

కేరళ రాష్ట్రం తరహాలేనే తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పనులను చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను నిలపడంతో కూలీలకు పనులు లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి జీవనం గడిపే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో 16 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సోమన్న, అనంతచారి, సుహాసిని, మమత, చంద్రనాయక్, సంధ్య, కౌసల్య, భద్రమ్మ, చంద్రకళ, నిర్మల, ముంతాజ్, హాసీనా, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓల సంఘం అధికారుల క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా 2023డైరీని జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ జిఈఓ మాకం రఘువరణ్, ఎంపిడిఓ సంఘం అధ్యక్షులు, కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాలోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నడూ లేని విధంగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సిఎంఆర్ఎఫ్ నిధులను అందిస్తుందని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ అధ్యక్షతన ఐదు మండలాలల్లో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి లబ్దిదారులకు జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి అందజేశారు. మొత్తం 6.45లక్షల విలువ చేసే సిఎం రిలీఫ్ ఫండ్ 23మంది లబ్దిదారులకు అందజేసినట్లు



పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ ఇంచార్జ్ భూపెల్లి రాజు, ఎంపిటీసీ రాజమణీ, చీమల వంశీ తదితరులు పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు


## బిఆర్ఎస్ ఆవిర్భావ సభలో బిసిల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చెయ్యాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 17, ప్రభాతవార్త:

నేడు ఖమ్మం జిల్లాలో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మంగళవారం డిమాండ్ చేశారు. తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ సాధించుకొని ఎనిమిదేళ్లు గడిచిన బడుగు బలహీన వర్గాల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం బిసిల అభివృద్ధికి చేయూతనివ్వకుండా రాజ్యాంగ విలువల్ని తుంగలో తొక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో సగానికి పైగా బిసి విద్యార్థులు ఉన్నారని వారు ఫీజు రీయంబర్స్‌మెంటు పూర్తి స్థాయిలో విడుదల చేయటం లేదన్నారు. చదువుకున్న బిసి విద్యార్థులు బిసి కార్పోరేషన్ ద్వారా లోన్లు ఇవ్వాలని డిమాండు చేశారు. అదేవిధంగా విద్య, వైద్య, రాజకీయ, ఉద్యోగ పదోన్నతుల్లో బిసిలకు తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా మేధావులు, యువత, రాజకీయ నాయకులు చేయిచేయి కలిపి బిసి హక్కులకై సమర శంఖం పూరించాలన్నారు.

## నిజాన్ని నిర్భయంగా రాసేదే వార్త



- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు అక్రమాలపై ఎప్పటికప్పుడు తన కలంతో నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజా ప్రతినిధులను, అధికారులను మేల్కొలిపేదే వార్త దినపత్రిక అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వార్త దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచడం, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో మిగతా పత్రికల కన్నా ముందు వరుసలో వార్త దినపత్రిక ఉంటుందని ఇకముందు కూడా ప్రజా సమస్యలతో పాటు అవినీతి అక్రమాలను వెలికితీసి వాటి నిర్మూలన కోసం తన వంతు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్త డివిజన్ స్టాఫర్ ఆకుల రమేష్, రూరల్ జర్నలిస్టు ధర్మారపు శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసి నర్సింగ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## లచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటు

మహబూబాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:



ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన జటంగి లచ్చయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలోని లచ్చయ్య నివాసంలో ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం ఆశయ సాధన కోసం ఎర్రజెండా ఎల్లప్పుడూ పేదల పక్షాన అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుణగంటి రాజన్న, మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, కుర్ర మహేష్, బానోత్ వెంకన్న, అల్వాల ఆనంద్, మందుల మహేందర్, చేకూరి గణేష్, వెంకన్న, యాదగిరి, విజయ్ కుమార్, నర్సయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని నడపలేరు



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** ఖమ్మంలో బీఆర్ఎస్ బహిరంగ సభకు ముందస్తుగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ జిల్లాలో భారీ బహిరంగ సభలకు విపరీతమైన ఖర్చు పెడుతూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, తక్షణమే ప్రజా సమస్యలపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమస్యల డిమాండ్లతో కూడిన బహిరంగ లేఖను రేపు ముఖ్యమంత్రికి ఇవ్వడం కొరకు పర్మిషన్ ఇవ్వకపోగా న్యూడెమోక్రసీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శిని ఖమ్మంలో అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించటాన్ని పార్టీ తిరుమలాయపాలెం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. తక్షణమే భేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా మా పార్టీ జిల్లా కార్యదర్శిని మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్‌రావుని ఇద్దరిని తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో రేపు సభను ఖచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్, నందిపాటి ఉపేందర్, దారుమల్ల శ్రీరాములు, గురవయ్య, డాన్, కారుపాటి వీరస్వామి, సురేష్, లెనిన్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్నకు నివాళులు



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు తండ్రి అయిన చామకూరి చిన్న వెంకన్న (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం చిన్న వెంకన్న తన నివాసంలో తుది శ్వాస విడిచారు. వెంకన్నకు ముగ్గురు కుమారులు, కుమార్తె కలరు. చిన్న వెంకన్న మృతి వార్త స్థానికుల ద్వారా తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ జగదీష్, డీసీసీబీ డైరెక్టర్ తిరుమలాయపాలెం సొసైటీ చావా వేణుగోపాలకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, దొండపాటి అశ్వినికుమార్, రాయల సునీల్, సోషల్ మీడియా అధ్యక్షులు దూదిమెట్ల శ్రీనివాస్, పిండిప్రోలు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పసలది ముత్తయ్య, దొడ్డ గురవయ్య, చామకూరి శరత్, చామకూరి చిన్ని వెంకట్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు భౌతకాయంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలు బుధవారం నిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి



**నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:** పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు రచ్చా నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం చెన్నారం గ్రామం నందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోవడంతో పాటు ఎరువుల ధరలను అధికంగా పెంచడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతులకు తీవ్ర నష్టం కలిగించే విద్యుత్ సరళీకృత విధానాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి, వృత్తి సంఘాల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేయండి



**నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:** పంటల వివరాలను సర్వే నెంబర్ల వారీగా రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేయాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు.మంగళవారం కట్టుకాచారం, కొంగర గ్రామాలలోని వరి పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాటు దశలో ఉన్నదని, ఈ దశలో కలుపు లేకుండా చూసుకోవాలని ఆయన రైతులకు చెప్పారు. జింకు లోపం లక్షణాలు ఉన్నట్లయితే జింక్ సల్ఫేట్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని ఆయన చెప్పారు. రైతులకు ఆయన పలు సూచనలు చేసారు. అలాగే, బోదులబండ గ్రామంలో ఏఇవో నమోదు చేస్తున్నటువంటి పంటల నమోదు వివరాలను నేలకొండపల్లి మండల ఏవో ఎస్వికే నారాయణరావు తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు అరవింద్, అవినాష్, రైతులు చిట్టూరి అచ్యుయ్య, లక్ష్మీనారాయణ, ధర్మారావు, గోపాలస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త



## మండల మీడియా ఇంచార్జీగా రామచంద్రు



**నెల్లికుదురు, జనవరి 17, ప్రభాతవార్త** బిఆర్ఎస్ మండల మీడియా ఇంచార్జీగా మండల కేంద్రానికి చెందిన పులి రామచంద్రును ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....పార్టీ మండల ఉపాధ్యక్షులుగా చేస్తున్న రామచంద్రు సేవలను గుర్తించి, పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా మండల మీడియా ఇంచార్జీగా నియామకం చేసినట్లు తెలిపారు. అనంతరం రామచంద్రు మాట్లాడుతూ......తమను గుర్తించి తనకు అప్పగించిన ఈ బాధ్యతతో పార్టీకి మీడియాకు అనుసంధానంగా ఉంటూ, తన్నైలితో సేవలందించనున్నట్లు తెలిపారు. తనకు ఈ అవకాశం ఇవ్వడానికి సహకరించిన ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు, జడ్పీటీసీ మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డితోపాటు మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**నెల్లికుదురు, జనవరి 17, ప్రభాతవార్త** మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు వార్డు సభ్యులు మాదిరి ప్రశాంత్‌తోపాటు ప్రశాంత్ అనుచరులు అయా పార్టీలకు రాజీనామ చేసి మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, స్థానిక ఎంపిటీసి అదూరి సుభాషిణి కళాధర్ రాజులు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న సంక్షేమాలు, మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ముఖ్యమంత్రి ఆశీస్సులతో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు దొనికెన శ్రీనివాస్, మండల కార్యదర్శి గొల్లపెల్లి యాదగిరి, జిల్లా నాయకులు రేసు వెంకన్న, యువనాయకులు ఎడ్ల మహేష్‌తోపాటు 40కుటుంబాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్నాథం జ్ఞాపకార్ధం పండుగ క్రీడలు



**నెల్లికుదురు, జనవరి 17, ప్రభాతవార్త** తన తండ్రి కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం జ్ఞాపకాల కోసమే ప్రతి యేట సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని నైనాల గ్రామంలోని గ్రాయ యువతి,యువకులకు వివిధ క్రీడా కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు తెలిపారు. జగన్నాథం మెమోరియల్ యువజన సంఘం ఆధ్వర్యంలో నైనాల గ్రామంలో 15, 16 తేదీల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు భహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తిలక్‌బాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నైనాల గ్రామ కార్యదర్శి రామరాజు, తోట నర్సయ్య, బాణాల యాకయ్య, తోట శ్రీనివాస్, ఎండి యాకుబ్, స్వామి పాల్గొన్నారు.

# ముగిసిన మల్లన్న జాతర





**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని మచ్చర్ల శివారు అటవీ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మల్లిఖార్జునస్వామి జాతర తుది ఘట్టం మంగళవారం నాటితో ముగిసింది. ఈనెల 16న దేవునిగుట్ట మీద నిర్వహించిన స్వామివారి కళ్యాణం అనంతరం మంగళవారం గుట్టకింద ఎల్లమ్మతల్లి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం నుండి భక్తుల కోలాహలం చోటు చేసుకుంది. ఎల్లమ మ్మతల్లి గుడి వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు భక్తులు కళ్యాణ వేడుకను తిలకించేందుకు సహకరించారు. ముందుగా నిర్ధేశించిన ప్రకారం ఎల్లమ్మతల్లి సన్నిధిలో ఒగ్గు కళాకారులు, పూజారులు పట్నాలు తొక్కే కార్యక్రమం నిర్వహించి అనంతరం కళ్యాణోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లి మహిమను భక్తులకు చూపేందుకు మేకపోతుకు మత్త గొలిపారు. పూర్తిగా వేప ఆకులతో మేకపోతును కప్పి శివసత్తుల పూనకాలు, ఒగ్గు పాటలు, డోలు వాయిద్యాల మధ్య ఈ ప్రక్రియను

### ఘనంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం
### అలరించిన పట్నాలు, బోనాలు

నిర్వహించారు. మచ్చర్ల గ్రామానికి చెందిన యాదవ కుటుంబాలతో పాటు మండలంలోని వివిధ ప్రాంతాల నుండి జాతరకు తరలివచ్చిన భక్తులు ఈ దృశ్యం చూసి భక్తితో పులకించిపోయారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. నైవేద్యం తయారు చేసి పెట్టిన బోనాల కుండలను తమ తలలపై దరించిన భక్తులు ఎల్లమ్మతల్లి గుడి చుట్టూ ప్రదిక్షణ చేసి వాటికి అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా బద్దిపోచమ్మతల్లికి కూడా పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. పూజల అనంతరం వనభోజన కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 14 నుండి ప్రారంభమైన మచ్చర్ల మల్లిఖార్జునస్వామి జాతర నాలుగు రోజుల పాటు ఘనంగా కొనసాగింది. మచ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ జాతర వేడుక నిర్వహించారు. యాదవసంఘం ప్రతినిధులు కాడబోయిన నర్స య్య, ఆవుల రాములు, గుండెబోయిన మల్లేష్‌ల ఆధ్వర్యంలో ఉత్స వాల నిర్వహణ కొనసాగింది.

# ప్రభకు అడ్డుగా పేదరికం

### ఆదుకుంటే జాతీయస్థాయికి

**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

ఆ క్రీడాకారిణి తన ప్రతిభను ప్రదర్శించడానికి ఆమె పేదరికమే ఆమెకు అడ్డొస్తోంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన కళను ప్రదర్శించే అవకాశాలు వస్తున్నప్పటికీ వాటిని అందుకునే ఆర్థిక సో ్థమత లేని పరిస్థితిలో నిస్స హాయతతో నిట్టూరుస్తోంది. ఆర్థికంగా ఆదుకొని చేయూతనిచ్చే వారుంటే తన సత్తా ఎమిటో చూపిస్తానంటోంది ఆ బాలిక. గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన గొడిశాల అంకిత తైక్వాండో క్రీడలో దిట్ట. ఈ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీల్లో తన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాధించింది. అదే సమయంలో జాతీయస్థాయి పోట ీలకు కూడా ఎంపికైంది. కాని ఇక్కడే ఆమెను దురదృష్టం వెంటాడు తోంది. ఉత్తరప్రదేశ్‌లో జరిగే ఈ జాతీయస్థాయి పోటీలకు వెళ్లి పాలొ ్గనేందుకు అవసరమైన ఆర్థిక స్థోమత లేని అంకిత ఏమీ చేయలేని నిస్స హాయ సి ్థతిలో సాయమందించే వారి కోసం ఎదురు చూస్తోంది. తన ఆవేదనను మీడియా ద్వారా సమాజానికి తెలపాలనే ఆలోచనతో మంగళవారం స్థానిక విలేకరుల ముందు తన భాధను వ్యక్తం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లి పోటీల్లో పాల్గొని రావడానికి రూ.40 వేలు ఖర్చు వస్తుందని, తమది నిరుపేద దళిత కుటుంబం కావడం వల్ల తన తల్లిదండ్రులు అంత మొత్తాన్ని సమకూరే ్చ పరిస్థితిలో లేరని ఆవేదనతో తెలిపింది. అందివచ్చిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తన ప్రతిభను జాతీయస్థాయిలో ప్రదరి ్శంచే అవకాశం కోలో ్పవలసివస్తున్నదని,



ఈనెల 26న జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో తాను పాల్గొనేందుకు దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. సహృదయంతో ముందుకొచ్చే వారు ఎవరైనా ఉంటే 9701275451, 9949512440 నంబర్లకు ఫోన్‌పే ద్వారా అందజేయాలని అంకితతో పాటు ఆమె కుటుంబ సభ్యులు,

# ప్రశ్నించే గొంతుకులను నొక్కి వేస్తున్న బిఆర్ఎస్

### నిర్భందాలతో ప్రజా ఉద్యమం ఆపలేరు

**కొత్తగూడ జనవరి 17 ప్రభాతవార్త**

ప్రశ్నించే గొంతుకులను నొక్కి వేస్తున్న బిఆర్ఎస్ నిర్భందాలతో ప్రజా ఉద్యమం ఆపలేరని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ నాయకులు పుల్లన్న అన్నారు.నేడు ఖమ్మంలో వస్తున్న సీఎం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రజా సమస్యలను పరిష్కారం చేయకుండా కనీసం నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ లేకుండా నిర్భందకాండను కొనసాగిస్తూ టీఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి ఎన్నికల్లో మరిపించే విదంగా కోట్లాది రూపాయలు పేద ప్రజల దానాన్ని వృదా చేస్తూ దేశం గర్వపడే విధంగా మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సిపిఐ,సిపిఎం అవకాశవాద కమ్యూనిస్టు పార్టీలతో ఘనంగా సభను నిర్వహిస్తున్నట్లు ప్రచారం ఆర్భాటం చేసుకుంటున్నారని అన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి సూటిగా కొన్ని ప్రశ్నలు వేస్తున్నామని వాటికి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేసారు.

తెలంగాణ వచ్చిన వెంటనే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తారన్న వాగ్ధానాన్ని ఎందుకు అమలు చేయలేదో, దళితులకు మూడు ఎకరాల భూమి ఏమైందో చెప్పాలన్నారు. 9 సంవత్స రాల కాలంలో ఏ ఒక్క దళిత రైతు కైనా సెంటు భూమి కూడా ఎందుకు ఇవ్వలేక పోయారన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ గిరిజనులకు 15 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిస్తానని మూడు దఫాలుగా సర్వేలు చేపట్టి స్వయంగా మా వద్దకు వచ్చి కుర్చీ వేసుకొని కూర్చుని పట్టాలిస్తానని వాగ్దానం చేసి పట్టాలు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇల్లు స్థలాల కేటాయింపు విషయం ఇప్పటివరకు తేల్చే పరిస్థితి లేదని, ఇంటికో



ఉద్యోగం మాటేమిటి అని అన్నారు.వేలాదిమంది అమరవీరుల నెత్తుటి త్యాగాలతో ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణను అప్పుల కుప్పలుగా మార్చి మరల ఎన్నికల్లో తిరిగి గద్దెనెక్కె ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.ఇలాంటి చర్యలను ప్రజలు ప్రజాస్వామ్య వాదులు మేధావులు వ్యతిరేకించాలని తను చేసిన వాగ్దానాలను ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ,గంగారం మండలాల కమిటీనాయకులు సాంబరాజు,సిద్దబోయిన జీవన్, సురేష్, లక్ష్మణ్,గణేష్,పాపారావు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని వడ్డెరిగూడెంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన వల్లెపు యాకమ్మ కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. యాకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల కు బియ్యం అందజేసారు. నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, యాకుబ్ పాషా, శివరాత్రి సంపత్, యాదగిరి, స్వామి, వెంకన్న పాల్గొన్నారు.




# ముదిరాజుల వృత్తి రక్షణకు ఉద్యమించాలి

### 20న గూడూరులో ర్యాలీ, సభ



**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాల్లోని ముదిరాజులు తమ వృత్తి రక్షణకు ఉద ్యమించాల్సిన అవసరం ఉందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్ అన్నారు. గూడూరులో మంగళవారం జరిగిన ముదిరాజ్ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ మండలాలకు చెందిన ముదిరాజ్‌లు అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారని, మత్స్య కార్మికులుగా జీవిస్తున్న ముదిరాజ్‌లను చెరువుల్లో చేపలు పట్టుకోనివ్వడం లేదని అన్నారు. కోర్టు తీర్పులను అధికారులు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ జిఓలను రాత్రికి రాత్రే మార్చి ముదిరాజ్‌లను చేపలు పట్టుకునే వృతికి దూరం చేస్తున్నారన్నారు. 1/70 చట్టం రాకముందు ఏర్పడిన మత్స్య పారిశ్రామిక సంఘాలకు చెందిన ముదిరాజ్‌లకు ఏజెన్సీ ప్రాంతాలలోని చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు ఉన్నప్పటికీ దానిని నిరోధించేందుకు ప్రయత్నిస్తున్నారని, మాడా గ్రామాలలో కూడా ముదిరాజులను చేపలు పట్టనివ్వడం లేదని ఆరోపించారు. ఈ సమస్యల నేపథ్యంలో ముదిరాజుల వృత్తి రక్షణ కొరకు రాష్ట్ర ముదిరాజ్‌మహాసభ ఆధ్వర్యంలో ఉద్యమించేందుకు నిర్ణయించడం జరిగిందని ఇందులో భాగంగా గూడూరు మండల కేంద్రంలో ఈనెల 20న వృత్తిరక్షణ ర్యాలీ, సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి గూడూరు, కొత్తగూడ, గార్ల, బయ్యారం మండలాల ముదిరాజ్‌లు పెద్దెత్తున తరలిరావాలని శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో పాండవుల మల్లయ్య, అశోక్, సదానందం, రాజ్‌కుమార్, జంపయ్య, వెంకన్న, కుమారస్వామి పాల్గొన్నారు.

# బిజెపి వైపే ప్రజల చూపు



**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త**

దేశంలో సుపరిపాలనను అందిస్తున్న బిజెపి పార్టీవైపే రాష్ట్ర ప్రజలు తమ మొగ్గు చూపుతున్నారని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. గూడూరు శివారు వడ్డెరిగూడెంలో నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దెను ఆయన మంగళవారం ఆవిష ్కరించి పార్టీ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా వడ్డెరిగూడెం గ్రామానికి చెందిన పలువురు బిజెపిలో చేరగా వారికి పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చెల్పూరి వెంకన్న, మెరెడ్డి సురేందర్, శ్రీశైలం, నాగరాజు, రాంబాబు, మండల అధ్యక్షుడు మోతీలాల్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇకనుండి నూతన కలెక్టరేట్‌లో కార్యకలాపాలు



జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** నూతనంగా జిల్లా కేంద్రంలోని నిర్మించిన జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన కార్యాలయాలలో కార్యకలాపాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ప్రారంభించిన ఐడిఓసి కార్యాలయాన్ని సందర్శించి వసతులను పరిశీలించి ఇంటర్నెట్ కనెక్షన్ వెంటనే తీసుకోవాలని సిబ్బంది అవసరాలకనుగుణంగా గదులను ఏర్పాటు చేసుకోవాలని, వీడియో కాన్ఫరెన్సు నిర్వహించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ కె. శశాంక సూచించారు. శాఖల వారిగా గదులను ఏర్పాటుచేయడంతో పాటు ఆయా శాఖల పేర్లతో బోర్డులను ఏర్పాటుచేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అధికారులు సుబ్బారావు, సన్యాసయ్య, తనేశ్వర్, సూర్యనారాయణ, వెంకట రమణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన

## డిపిఓ వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డా.అప్పయ్య



**ములుగు, జనవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను ములుగు జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్యలు మంగళవారం ములుగు మండలంలోని ములుగు, దేవనగర్ తదితర గ్రామాలలో సెంటర్లను పరిశీలించారు. గ్రామపంచాయతీలలో కంటి వెలుగు ఏర్పాట్లకు సర్పంచ్‌లు సహకరించాలని, వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించాలని వారు ఆదేశించారు.

# నేడు ఖమ్మంలో బిఆర్ఎస్ భారీ సభ

## విజయం కోసం మానుకోటలో మంత్రి ర్యాలి... గులాబిమయమైన జిల్లా కేంద్రం



**మహబూబాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నామకరణ చేసిన తదుపరి తొలిసారిగా కనివిని ఎరుగని రీతిలో ఖమ్మం నగరంలో భారీ బహిరంగ సభను ఏర్పాటుచేయాలని గత కొన్ని రోజుల క్రితం నిర్ణయించగా అందుకు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేడు ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలిని నిర్వహించారు. దీంతో మానుకోటలో ఎటుచూసిన గులాబి జెండాలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత బకాయిలపై రైతులను వేధిస్తున్న బ్యాంకు అధికారులు

## రైతు బంధు డబ్బులను పాత బకాయిలో జమ చేసుకుంటారా?

## జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతు బాధలను తెలిపిన ఎంపి కవిత



**కురవి, జనవరి 17, ప్రభాతవార్త:** రైతు ఎండనక, వాననక ఎంతో కష్టపడి సమాజానికి బుక్కెడు అన్నం పెడుతుంటే కష్టం వచ్చినప్పుడు బ్యాంకుల ద్వారా కొద్ది మొత్తంలో ఋణం తీసుకుంటారు.

అయితే కొంతమంది బ్యాంకు అధికారులు ఇదే అదునుగా భావించి ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడి కోసం రైతులకు రైతు బంధు పేరుతో నగదును రైతు ఖాతాల్లో వేయడంతో ఆ డబ్బులను ఆ రైతు తీసుకున్న అప్పు కింద జమచేసుకుంటున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి సంఘటనే కురవి మండలంలో రైతులకు జరిగింది. మంగళవారం ఎంపీ మాలోత్ కవిత మండల కేంద్రంలోని కర్షక సేవా సహకార సంఘానికి వెళ్లిన సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకొని బ్యాంకు అధికారులు రైతుబంధు డబ్బులు ఇవ్వడం లేదని పాత అప్పుల క్రింద జమ చేసుకుంటున్నారని, పెట్టుబడి కోసం మళ్లీ అప్పులు చేయవలసి వస్తుందని ఎంపీ మాలోత్ కవితతో చెప్పడంతో వెంటనే స్పందించిన ఎంపీ బ్యాంకు అధికారులతో, జిల్లా కలెక్టర్ కె. శశాంకతో ఫోన్‌లో మాట్లాడి ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని రైతు బంధు పథకం లక్ష్యాన్ని దెబ్బతీయవద్దని కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## సమీక్షలో కలెక్టర్, ఎంఎల్ఎ సూచన



**భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించుటకు అంకిత భావంతో పనిచేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశించారు. పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం మాతా శిశు సంరక్షణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని విధాఉలుగా వైద్య సదూపాయాలు అందాలనే కారణంతో మౌలిక సదూపాయాల కల్పన, సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకున్నప్పటికి ఆశించిన మేరకు వైద్య సదూపాయం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 100 పడకల ఆసుపత్రిలో 30 మంది వైద్యులు, ఆరుగురు గైనకాలజిస్ట్‌లు, మొత్తం 36 మంది ఉన్నా గత నెలలో ప్రసవాలు తక్కువ కావటం విచారకరమని అన్నారు. కనీసం ప్రతి నెల 200 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవలని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో గల సదూపాయాలు భోజనం, టిఫిన్, నీరు, కరెంట్ వంటి సదూపాయాలతో పాటు ఉద్యోగులు, పారా మెడికల్ సిబ్బంది, వైద్య అధికారులు తదితర అంశాలపై చర్చించారు. డాక్టర్‌లు అందుబాటులో ఉండాలని, సుఖ ప్రసవాలు 100 జరపాలని, ఇటీవల ఇద్దరు శిశువులు చనిపోవటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉద్యోగులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. ఈనెల 26 నుండి అన్ని రకాల సర్జరీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వైద్య సిబ్బందికి బయో మెట్రిక్ విధానంను అమలు చేయటం జరుగుతుందని, అటెండెన్స్ పరిశీలన అనంతరం వేతనాల చెల్లింపు జరుగుతుందని అన్నారు. జిల్లాలో విపత్కర సమయంలో ప్రవేట్ అంబులెన్స్‌ను వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న అంబులెన్స్‌ను మాత్రమే పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వద్ద ఉదయం 9 గంటలకు సకాలంలో వైద్యులు రావాలని, ఇటివల 108 వాహనంలో ప్రసవాలు జరిగే వరకు జాప్యం చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమీక్షలో జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ దనసరి శ్రీరాం, హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ సంజీవయ్య, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కోమురయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి శ్రీదేవి పలువురు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు జన సమీకరణ

## సభను విజయవంతం చేయాలి... సమీక్షలో పాల్గొన్న మంత్రి, ఎంపీ



**కురవి, జనవరి 17, ప్రభాతవార్త:** నేడు ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు బిఆర్ఎస్ నాయకులను సమీకరణ చేసి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

మంగళవారం మండల కేంద్రంలోని ఆంధ్రాబ్యాంకు సొసైటీ నందు ఎంపీ మాలోత్ కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో మండలం నుండి బిఆర్ఎస్ నాయకులను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయుటకు మండల ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నేరడ, కాంపల్లి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, కురవి సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావు, ఆలయ చైర్మన్ బదావత్ రామునాయక్, ధర్మకర్త మండలి నాగిరెడ్డి, కొతణం విజయ్, తుకారాం నాయక్, దైదా భద్రయ్య, ఇరుగు వెంకన్న, నాయకులు తోట లాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

# కంటివెలుగు ఏర్పాట్లను పరిశీలించిన డిఆర్‌డివో

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 17:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు ఏర్పాట్లను మంగళవారం డిఆర్‌డివో ఎ.శ్రీనివాస్ కుమార్, సిఎల్‌వో ఉమాశ్రీ, వంగర, ముల్కనూర్ యుపిహెచ్‌సి పరిదిలోని సెంటర్లను పరిశీలించారు. కంటి వెలుగు నిర్వాహనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్.భాస్కర్, ముల్కనూర్ పిహెచ్‌సి డా.శ్రీనివాస్, వంగర పిహెచ్‌సి డా.శ్రీనాథ్, వంగర పంచాయితి కార్యదర్శి గుడికందుల మధు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

